Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com 05 సోమవారం,మే 2025 సంపుటి :2 సంచిక: 221 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-






2

### గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణకు చేసిన
## అన్యాయం స్పష్టంగా కనిపిస్తోంది:

మిర్యాలగూడలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో

ఎస్సెల్బీసీ ప్రాజెక్టు పూర్తి, కందమల్ల పునఃప్రారంభంపై హామీ

గత ప్రభుత్వం కాళేశ్వరంపైనే దృష్టి పెంట్టిందన్న ఉత్తమ్

దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులను విస్మరించారని విమర్శ

మంత్రి ఉత్తమ్ సమీక్ష

తెలంగాణ వీణ

ఎస్సెల్బీసీ (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ) సొరంగ మార్గం ప్రాజెక్టును ఎలాగైనా పూర్తి చేస్తామని, నిలిచిపోయిన కందమల్ల ప్రాజెక్టు పనులను తిరిగి ప్రారంభిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

### కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో అగమ్యగోచరంగా
# విద్యార్థుల భవిష్యత్తు

కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరి, విద్యార్థుల పాలిట శాపంగా మారింది.

బడా కాంట్రాక్టర్లకు వేల కోట్ల బిల్లులు చెల్లిస్తారు కానీ,
విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వారా
విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి రావడం
ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనం.
బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు

తెలంగాణ వీణ



2

### తుపాకీతో అమాయకులను చంపేవారితో
# చర్చల ప్రసక్తే లేదు
### కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్: తెలంగాణ వీణ



మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్ ఆగదని, మావోయిస్టులు ఆయుధాలు వీడాల్సిందేనని, లొంగిపోవాల్సిందేనని తేల్చిచెప్పారు. తుపాకీ వదిలిపెట్టేవరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదన్నారు.

మిగతా 2 లో



### తోకాడిస్తున్న పాకిస్తాన్ ఇగ్లా-ఎస్ మిస్సైల్స్‌ని సిద్ధం చేసిన భారత సైన్యం..!

తెలంగాణ వీణ

పహల్గాం తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. రోజురోజుకు పరిస్థితులు దిగజారుతున్నాయి. ఇప్పటికే సరిహద్దుల్లో పాకిస్తాన్ సైన్యం కవ్వింపులకు పాల్పడుతున్నది. ఈ క్రమంలోనే రష్యా నుంచి భారత్ ఇగ్లా-ఎస్ మిస్సైల్‌ని దిగుమతి చేసుకున్నది. అత్యవసర సమయాల్లో వినియోగించేందుకు భారత్ ఈ స్మాల్‌రేంజ్ మిస్సైల్‌ను దిగుమతి చేసుకుంది.

మిగతా 2 లో

### భారత్-పాకిస్థాన్
# ఉద్రిక్తతలు
## ఎయిర్ చీఫ్ మార్షల్‌తో ప్రధాని భేటీ

తెలంగాణ వీణ

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ సైనికాధికారులతో వరుస భేటీలు నిర్వహిస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. తాజాగా ఎయిర్ చీఫ్ మార్షల్అమర్‌ప్రీత్ సింగ్ తో ప్రధాని భేటీ అయ్యారు.ఢిల్లీలోని ప్రధాని నరేంద్రమోదీ నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఉగ్రదాడికి ప్రతిగా భారత సైన్యం తీసుకుంటున్న చర్యలపై ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే శనివారం భారత నౌకాదళాధిపతి, అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠీ కూడా ప్రధానితో సమావేశమయ్యారు.




### అవసరమైతే అణుబాంబులతో
# దాడి చేస్తాం..
### రష్యాలోని పాక్ దౌత్యవేత్త రెచ్చగొట్టే వ్యాఖ్యలు

తెలంగాణ వీణ

పహల్గాం ఉగ్రదాడి తో భారత్ పాకిస్థాన్ దేశాల మధ్య మొదలైన ఉద్రిక్తతలు అంతకంతకే పెరుగుతున్నాయి. ఇరు దేశాల ఒకరిపై ఒకరు ప్రతీకార చర్యలకు దిగుతున్నారు. భారత్ సింధూ జలాల నిలిపివేత, ఎగుమతులు, దిగుమతులపై ఆంక్షలు లాంటి నిర్ణయాలు తీసుకుంది. అయినా పాకిస్థాన్ ప్రతీకార చర్యలకు పాల్పడుతోంది. రెచ్చగొట్టే వ్యాఖ్యలతో బెదిరింపులకు దిగుతోంది.అయితే పాకిస్థాన్ తుపాకి రాముడి బెదిరింపులను భారత్ లెక్కచేయడంలేదు. అన్ని వైపుల నుంచి అన్ని విధాలుగా పాక్‌ను దిగ్బంధనం చేస్తూ వస్తోంది. ఇది పాక్‌ను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ క్రమంలో ఆ దేశానికి చెందిన నేతలు నోటికొచ్చిన కూతలు కూస్తున్నారు. తాజాగా రష్యాలోని పాక్ దౌత్యవేత్త మహమ్మద్ ఖలీద్ జమాలీ భారత్‌కు అణు బూచిని చూపించి బెదిరించే ప్రయత్నం చేశారు.ఒకవేళ న్యూఢిల్లీ తమపై దాడి చేస్తే అణ్వాయుధాలు సహా పూర్తి శక్తిని వినియోగిస్తామని అన్నారు. రష్యా ఛానల్ ఆర్‌టీకి ఇంటర్వ్యూ ఇస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2 లో





### భారత్‌తో యుద్ధం వస్తే ఇంగ్లాండ్ పారిపోతా.. పాక్ ఎంపీ

తెలంగాణ వీణ

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి.

మిగతా 2 లో

### మీరు కోరుకున్నది
## కచ్చితంగా జరుగుతుంది..
### పాక్‌తో ఉద్రిక్తతల వేళ రాజ్‌నాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు..!

తెలంగాణ వీణ

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రికత్తలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్‌పై దాడికి ప్రయత్నించేవారికి సరైన సమాధానం చెబుతామన్నారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడుకోవడం రక్షణమంత్రిగా తన బాధ్యత అన్నారు. ప్రధాని మోదీ పనితీరు. పట్టుదల గురించి అందరికీ ఈ విషయం తెలుసునని..



Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## పచ్చని పల్లెల్లో రాజకీయాల చిచ్చు

పల్లెటూరు అంటేనే ప్రకృతి సోయగాలు, అందమైన జీవితం, ఆనందాయక జీవనం, పరస్పర సహకారం, స్నేహబంధాలకు నిలయం. గడిచిన తరాల పల్లె ప్రజలు భేదాభిప్రాయాల కంటే బంధాలు, బంధుత్వాలకు ఎక్కువ విలువిచ్చేవారు. కానీ, రాను రాను కొన్ని పల్లెల్లో రాజకీయ పార్టీల జోక్యం ఎక్కువైంది. కొందరు నేతలు తమ స్వార్థం కోసం పల్లె ప్రజలను కులాలుగా, వర్గాలుగా విడగొడుతున్నారు. వారిలో వారికే చిచ్చుపెట్టి పగలు, ప్రతీకారాలతో కొట్టుకుచచ్చేలా చేస్తున్నారు. తద్వారా గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడేలా చేస్తున్నారు. పల్లె గడ్డపై రాజకీయ చిచ్చు నెమ్మదిగా వ్యాపించి, ఐక్యతను చీల్చే విషంలా మారి కల్మషమెరుగని మనుషుల మధ్య విద్వేషాన్ని పెంచుతున్నది. ప్రతి ఎన్నికతో పాటే పల్లెల్లో విభేదాలు, పగలు, ప్రతీకారాలు పెరుగుతున్నాయి. వర్గాలుగా విడిపోయిన ప్రజలు చిన్నచిన్న విషయాలపైనా గొడవ పడుతున్నారు. చివరికి ప్రాణాలు తీయటానికి కూడా వెనకాడని పరిస్థితికి వచ్చారు. ఒకే ఊరిలో రెండు వర్గాలు, రెండు ధ్వజాలు. ఒకే ఉత్సవానికి వేర్వేరు వేదికలు ఉండటం.. మిత్రులుగా ఉన్నవారు శత్రువులుగా, శత్రువులుగా ఉన్నవారు మిత్రులుగా మారడం చూస్తున్నాం. కొన్నిసార్లు బంధువులను కూడా బద్ధ శత్రువులుగా మారుస్తున్నాయి పల్లె రాజకీయాలు. చాలా చోట్ల గ్రామ పంచాయతీ సమావేశాలు అభివృద్ధి చర్చల కోసం కాకుండా పరస్పర ఆరోపణలకు అడ్డాగా మారుతున్నాయి. పంచాయతీ కార్యాలయం ఎదుట జరిగే సమావేశాల్లో అభివృద్ధి ప్రణాళికల గురించి కంటే పార్టీల గొడవలు, కార్యకర్తల కొట్లాటలు, ఎవరు ఏ పార్టీకి చెందినవారనే విషయాలే ప్రధానాంశాలు అవుతున్నాయి. పల్లెలో పార్టీకో పెద్ద రాజకీయ నాయకుడు, అతని కింద చిన్న నాయకులు.. వారి పంతమే నెగ్గాలనే ఆలోచనలు.. వెరసి గ్రామాభివృద్ధి కుంటుపడి రాజకీయ కక్షలు పెరుగుతున్నాయి. ఈ వర్గ విభేదాల కారణంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందించే నిధులు, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ, ముఖ్యంగా అర్హులైన వారికి చేరడం లేదు. నిత్యావసర సదుపాయాలు, ఉపాధి అవకాశాలు కొందరికే పరిమితమవుతున్నాయి. పథకాలు అర్హులైన, అవసరమైన వారి దరి చేరకుండా ఈ వర్గ రాజకీయాలు అడ్డుకుంటున్నాయి. చాలామంది వృద్ధులు, మహిళలు, పేదలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. ఒకప్పుడు గ్రామాభివృద్ధి కోసం కలలు కన్న యువత రాజకీయ అసహనంతో అట్టుడుకుతున్నారు. వారి హృదయాల్లో నూతన ఆశలు మొలకెత్తాల్సిన సమయంలో నిరాశ, నిస్పృహలు అలుముకుంటున్నాయి. ఊరంతా కలిసికట్టుగా ఎదగాలనే కలలు.. 'మా వర్గమే గెలవాలనే కుటిల కాంక్షలో కనుమరుగైపోతున్నాయి. ఒక పార్టీ గెలిచి మరో పార్టీ ఓడినప్పుడు గ్రామం గెలవదు. గ్రామం గెలవడం అంటే ప్రతి ఇంట్లో వెలుగు నిండటం.. ప్రతి కుటుంబంలో సంపద పెరగడం.. గ్రామంలో పిల్లలకు మెరుగైన విద్య, వైద్య సేవలు అందడం.. వృద్ధులకు గౌరవం లభించడం.. ప్రభుత్వ పథకాలు బలహీనవర్గాలకు అందడం. ఒక్కమాటలో చెప్పాలంటే గెలుపంటే సామూహిక అభివృద్ధి.రాజకీయాలు చేయడం, పార్టీలకు మద్దతుగా నిలవడం తప్పు కాదు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారానే తన భవిష్యత్తును నిర్ణయించే నాయకున్ని ఎన్నుకునే హక్కు ఓటరుకు ఉంది. కానీ, అది గ్రామస్థాయిలో వ్యక్తిగత పగ, ప్రతీకారాలకు సాధనంగా మారడం మాత్రం సరైనది కాదు. అందుకే పల్లె ప్రజలు విచక్షణతో మెలగాలి. పెద్ద పెద్ద నాయకులంతా బాగానే ఉంటారు. కానీ, గ్రామాల్లో సామాన్య కార్యకర్తలు మాత్రం కక్షలతో జీవిస్తుంటారు. ఇలా పగప్రతీకారాలు పెంచుకుంటూపోతే మనుషులు మాత్రమే కాదు, పల్లె కూడా నాశనమవుతుంది. వర్గ, కుల బలహీనతల్ని వదిలి, గ్రామాన్ని బతికించుకోవాలి. అభివృద్ధి పథంలో నడిపించుకోవాలి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాక, గ్రామ సమష్టి శ్రేయస్సు కోసం రాజకీయాలు చేయాలి. తాత్కాలికమైన వాటి కోసం బంధాలను, స్నేహాలను దూరం చేసుకోవడం సరికాదు. రాజకీయం ఎప్పుడూ అభివృద్ధి కోసం ఉండాలి. అంతేతప్ప వినాశనానికి కాదు.రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే ఆస్కారం ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా ఈ రాజకీయ కక్షలను పక్కనపెట్టి.. పల్లెలో సౌభ్రాతృత్వాన్ని, సహకారాన్ని తిరిగి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన పల్లెను మళ్లీ పచ్చగా, సస్యశ్యామలంగా మార్చాలి. అభివృద్ధి మార్గంలో అందరూ కలిసికట్టుగా సాగడమే ప్రజాస్వామ్యానికి నిజమైన విజయం.

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో అగమ్యగోచరంగా విద్యార్థుల భవిష్యత్తు

కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరి విద్యార్థుల పాలిట శాపంగా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. బడా కాంట్రాక్టర్లకు వేల కోట్ల బిల్లులు చెల్లిస్తారు కానీ, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వారా అని ప్రశ్నించారు. విద్యార్థుల చదువును, వారి జీవితాలను కాంగ్రెస్ సర్కార్ ప్రశ్నార్థకం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిగ్రీకాలేజీలకు ఫిజు బకాయిలు చెల్లించకపోవడంతో ఆరు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన పథకాన్ని ఎలాంటి మార్పు లేకుండా కేసీఆర్ అమలు చేసి గొప్ప మనసు చాటుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ హాయంలో కరోనా వంటి ఆర్థిక సంక్షోభ కాలం సహా, ఏనాడు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆపలేదని ఎక్స్ వేదికగా వెల్లడించారు.'బడా కాంట్రాక్టర్లకు వేలకోట్ల బిల్లులు చెల్లిస్తారు కానీ, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించరా?. కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరి, విద్యార్థుల పాలిట శాపంగా మారింది. వారి చదువును, జీవితాలను ప్రశ్నార్థకం చేస్తున్నది. డిగ్రీ కళాశాలలకు దాదాపు రూ. 800 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో 6 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్యగోచడంలో పడింది. డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి రావడం ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనం. సకాలంలో పరీక్ష నిర్వహించకపోవడంతో పీజీసెట్, లా సెట్, ఇతర పోటీ పరీక్షలు రాయడానికి మూడో సంవత్సరం విద్యార్థులు అర్హత కోల్పోతున్నారు. ఏప్రిల్ నెలలో జరగాల్సిన డిగ్రీ పరీక్షలను కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మా గాంధీ, పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఇప్పటికీ నిర్వహించకపోవడం ప్రభుత్వ చేతగాని తనమే. మరోవైపు ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు డిగ్రీ పరీక్షలు నిర్వహించకుండా నిరసనలు తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తున్నది.ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో యాజమాన్యాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. కళాశాల యాజమాన్యాలు అప్పులు తెచ్చి బోధన, బోధనేతర సిబ్బందికి జీతాలు చెల్లిస్తున్న పరిస్థితి. అద్దెలు, అప్పులు పెరిగిపోవడంతో ఈ ఏడాది డిగ్రీ అడ్మిషన్లను నిలిపివేయగా, కొన్నిచోట్ల కళాశాలలకు తాళం వేసి ఇప్పటికే సెలవులు ప్రకటించారు. ఇంత జరుగుతుంటే తమకేమీ పట్టనట్లు సీఎం, మంత్రులు వ్యవహరిస్తుండడం సిగ్గుచేటు. విద్యార్థుల భవిష్యత్తును, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని దివంగత సీఎం వైఎస్ ప్రారంభించిన పథకాన్ని ఎలాంటి మార్పు లేకుండా కేసీఆర్ అమలు చేశారు. గొప్ప మనసు చాటుకున్నారు. కరోనా వంటి ఆర్థిక సంక్షోభ కాలం సహా, ఏనాడు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆపలేదు.ప్రతి ఏటా సగటున రెండు వేల కోట్లు, తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో మొత్తం రూ.19 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేశాం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 17 నెలల్లో 17 పైసలు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద విడుదల చేయలేదు. ఈ ప్రభుత్వ ప్రాధాన్యాల్లో విద్య అనేది మిథ్య అని స్పష్టమవుతున్నది. యువ వికాసం పేరుతో ప్రతి విద్యార్థికి 5 లక్షల విద్య భరోసా కార్డు ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో పెట్టారు. దానికి అతి గతి లేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఇంకా మెరుగైన రీతిలో కొనసాగిస్తామని మేనిఫెస్టోలో చెప్పి, పథకాన్ని మరుగునపడేలా చేశారు. పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లిస్తామని మొన్న నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు గాలి మాటలే అయ్యాయి. రెండు నెలల్లో మొత్తం బకాయిలు క్లియర్ చేస్తామని, కళాశాల యాజమాన్యాలకు ఆర్థిక మంత్రి భట్టివిక్రమార్క ఇచ్చిన హామీ నీటి మూటలే అయ్యాయి. మాటమీద నిలబడేది లేదు, ఇచ్చిన హామీలు నెరవేర్చేది లేదు. ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు అందరిదీ అదే దారి. 'విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వడం ఈ రేవంత్ అన్న బాధ్యత' అంటూ స్పీచులు దంచే సీఎం.. ఈ నిర్లక్ష్యానికి ఎవరు బాధ్యులు?.విద్యార్థుల పరీక్ష ఫీజులు కూడా చెల్లించని దారుణమైన స్థితిలో మీ ప్రభుత్వం ఉందా?. మీ 17 నెలల పాలనలో సంక్షేమ హాస్టళ్లకు తాళాలు పడ్డాయి. డిగ్రీ కళాశాలలకు తాళాలు పడ్డాయి. మెడికల్ కాలేజీలకు తాళాలు పడ్డాయి. ఇక గురుకులాలది దీన గాథ ఏడాదిన్నర పాలనలో విద్యావ్యవస్థలో తెచ్చిన కాంగ్రెస్ మార్కు మార్పు ఇది. ఇప్పటికైనా కళ్ళు తెరిచి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, తక్షణం డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థుల జీవితాలు అంధకారం కాకుండా కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.' అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

మొదటి పేజీ తరువాయి

## గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణకు చేసిన అన్యాయం స్పష్టంగా కనిపిస్తోంది:

మొదటి పేజీ తరువాయి

మిర్యాలగూడలో ఆయన ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే అధికంగా దృష్టి సారించిందని, దీనివల్ల దక్షిణ తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఎస్సెల్బీసీ, దేవాదుల వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో గత పాలకులు విఫలమయ్యారని ఆయన విమర్శించారు. అంతేకాకుండా, పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టుల విషయంలోనూ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో సాగునీటి రంగం కోసం ప్రత్యేకంగా రూ.23 వేల కోట్ల రూపాయలను కేటాయించినట్లు ఆయన గుర్తుచేశారు. ఈ నిధులతో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు దక్షిణ తెలంగాణలోని ఇతర జిల్లాల సాగునీటి అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు..

## భారత్‌తో యుద్ధం వస్తే ఇంగ్లాండ్ పారిపోతా.. పాక్ ఎంపీ

మొదటి పేజీ తరువాయి

దీంతో పాకిస్థాన్‌పై భారత్ యుద్ధం చేస్తుందన్న భయం ఆ దేశ ప్రజలతోపాటు పాక్ నేతలను వెంటాడుతున్నది. ఈ నేపథ్యంలో రెండు దేశాల మధ్య యుద్ధం జరిగితే తాను ఇంగ్లాండ్‌కు పారిపోతానని పాక్ ఎంపీ అన్నారు. (%ఋఖఎఆఋఖఅఆ పీూ%) పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ సభ్యుడు షేర్ అఫ్జల్ ఖాన్ మార్వాట్ మీడియాతో మాట్లాడారు. భారత్‌తో యుద్ధం జరిగితే తుపాకీ చేతపట్టి సరిహద్దుకు వెళ్తారా? అని విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. 'భారతదేశంతో యుద్ధం జరిగితే నేను ఇంగ్లాండ్‌కు వెళ్తా' అని అన్నారు.కాగా, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ వెనక్కి తగ్గవచ్చని మీరు నమ్ముతున్నారా? అన్న ప్రశ్నకు మార్వత్ వ్యంగ్యంగా సమాధానమిచ్చారు. 'నేను చెప్పగానే వెనక్కి తగ్గడానికి మోదీ నా అత్త కొడుకునా?' అని అన్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.మరోవైపు జైలు శిక్ష అనుభవిస్తున్న పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పీటీఐ) సభ్యుడు షేర్ అఫ్జల్ ఖాన్ మార్వాట్. అయితే గతంలో ఆ పార్టీతో పాటు నాయకత్వంపై పదే పదే ఆయన విమర్శలు చేశారు. దీంతో ఇమ్రాన్ ఖాన్ ప్రధానిగా ఉన్నప్పుడు కీలక పదవుల నుంచి ఆయనను తొలగించారు.

## భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతలు..

మొదటి పేజీ తరువాయి

ప్రధాని నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ కూడా రెండుసార్లు సమావేశమైంది.తొలి భేటీలో భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు సింధూ జలాల పంపిణీని నిలిపివేయాలని, ఉగ్రదాడికి ప్రతిగా ధీటైన జవాబు చెప్పాలని నిర్ణయించారు. రెండో భేటీలో ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నట్లు ప్రకటించారు. దాడి చేయాల్సిన లక్ష్యాలు, దాడి సమయం త్రివిధ దళాలే నిర్ణయిస్తాయని తెలిపారు.గత శుక్రవారం యుద్ధ సన్నద్ధతలో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది. 2019లో పుల్వామా దాడికి ప్రతీకారంగా భారత వాయుసేన పాకిస్థాన్‌లోకి ప్రవేశించి దాడి చేసింది. నాటితో పోల్చుకొంటే రఫెల్ యుద్ధ విమానాలు, ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో ఐఏఎఫ్ శక్తి గణనీయంగా పెరిగింది.

## తోకాడిస్తున్న పాకిస్తాన్ ఇగ్లా-ఎస్ మిస్సైల్స్‌ని సిద్ధం చేసిన భారత సైన్యం..!

మొదటి పేజీ తరువాయి

దాంతో భారత గగనతల రక్షణ వ్యవస్థ మరింత పటిష్టం కానుందని ఆర్మీ వర్గాలు పేర్కొన్నాయి. సైన్యానికి ప్రభుత్వం ఇచ్చిన ఎమర్జెన్సీ ప్రొక్యూర్‌మెంట్ పవర్స్‌ని ఉపయోగించుకొని వాటిని కొనుగోలు చేశారు.వాస్తవానికి ఈ మిస్సైల్స్ కొద్దిరోజుల కిందటే భారత్‌కు చేరుకోగా.. ప్రస్తుతం పాకిస్తాన్‌తో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో సరిద్దులకు తరలిస్తున్నారు. ఈ మిస్సైల్స్ ఫైటర్ జెట్స్, ఛాపర్స్, డ్రోన్స్‌ని కూల్చొచ్చు. దాదాపు రూ.260 కోట్ల వ్యయంతో సైన్యం ఈ మిస్సైల్స్‌ని కొనుగోలు చేసింది. ఈ మిస్సైల్ పశ్చిమ సెక్టార్‌లో సరిహద్దుల్లో వాడేందుకు అనువుగా ఉండనున్నాయి. ఇవి ఇప్పటికే వాయుసేన అమ్ములపొదిలో ఉన్నాయి. ఫాస్ట్‌ట్రాక్ ప్రొక్యూర్‌మెంట్ కింద ఇటీవల కాలంలో ఆయుధాల విడిభాగాలు సైతం దిగుమతి చేసుకుంటున్నారు. దళాలను యుద్ధ సన్నద్ధతగా ఉంచేందుకు ఉపయోగ పడుతున్నాయి. తాజాగా 48 లాంచర్లు, 90 ఇగ్లా-ఎస్ క్షిపణుల కోసం సైన్యం టెండర్ విడుదల చేసింది. వీటిని ఫాస్ట్‌ట్రాక్ ప్రొక్యూర్‌మెంట్ కిందే కొనుగోలు చేయనున్నారు. వీటితో పాటు తర్వాతి తరం ఇగ్లాలపై సైతం రక్షణశాఖ దృష్టి సారించింది.వీటికి లేజర్‌బీమ్ రైడింగ్ సామర్థ్యం ఉండడం విశేషం. 1990 నుంచి ఇగ్లా మిస్సైల్స్‌ని సైన్యం వినియోగిస్తున్నది. దేశీయంగా ఉన్న సంస్థలు వీటిల్లో మార్పుతో ఇగ్లా-ఎస్ వెర్షన్ రెడీ చేశాయి. పాక్ సైన్యం పలు రకాల డ్రోన్లు, యూఏవీలు వినియోగిస్తున్న నేపథ్యంలో.. ఇగ్లా-ఎస్ మిస్సైల్ అవసరం భారత్‌కు ఎక్కువగా ఉండొచ్చని అంచనా.

## మీరు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుంది..

మొదటి పేజీ తరువాయి

ఆయన నాయకత్వంలో ప్రజలు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుందని.. ఈ విషయంలో తాను హామీ ఇస్తున్నానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో సంస్కృతి జాగరణ్ మహోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొని సంచలన వ్యాఖ్యలు చేశారు. సైనికులు దేశ భౌతిక స్వరూపాన్ని కాపాడుతున్నారని.. మరో వైపు రుషులు, జ్ఞానులు దేశ ఆధ్యాత్మిక రూపాన్ని పరిరక్షిస్తున్నారని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు. ఓ వైపు సైనికులు యుద్ధ భూమిపై పోరాడుతుంటే.. సాధువులు జీవన భూమిపై పోరాడుతున్నారన్నారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడడం తన బాధ్యత అని, దేశంపై దాడికి ప్రయత్నించేవారికి సరైన రీతిలో సమాధానం ఇవ్వడం తన విధి అన్నారు. మన ప్రధాని గురించి మీ అందరికీ తెలుసు. ఆయన పని విధానం, పట్టుదల ఏంటే తెలుసునని.. ఆయన సారథ్యంలో మీరంతా కోరుకునేది కచ్చితంగా జరుగుతుందని హామీ ఇస్తున్నానన్నారు. భారత్ శక్తి సాయుధ దళాల్లోనే కాకుండా.. సంస్కృతి, ఆధ్యాత్మికతలోనూ ఉందని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు.2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యంతో ఉన్నారన్నారు. ఇది చిన్న లక్ష్యం కాదన్నారు. ప్రపంచంలో భారతదేశం ప్రతిష్ట పెరిగిందనే వాస్తవాన్ని అందరూ అంగీకరిస్తారని.. ఈ కాబట్టి ఈ లక్ష్యం సాధ్యమవుతుందన్నారు. ఇదిలా ఉండగా.. రాజ్‌నాథ్ సింగ్ సోమవారం ఢిల్లీలో జపాన్ రక్షణ మంత్రి ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు. అంతర్జాతీయ భద్రతా పరిస్థితులపై చర్చించడం, ద్వైపాక్షిక రక్షణ సహకారంపై ఇద్దరు నేతలు చర్చించనున్నారు. భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత వాతావరణం నెలకొన్న సమయంలోనే ఈ భేటీ జరుగనున్నది. భారత్-జపాన్ మధ్య ఇప్పటికే మంచి స్నేహం ఉన్నది. ఇద్దరు నేతలు చివరిసారిగా గతేడాది నవంబర్‌లో లావో పీడీఆర్‌లో జరిగిన ఏషియన్ రక్షణమంత్రుల సమావేశంలో కలిశారు. ఆ సమయంలో ద్వైపాక్షిక రక్షణ, సాంకేతిక సహకారంపై చర్చించారు.

## అవసరమైతే అణుబాంబులతో దాడి చేస్తాం..

మొదటి పేజీ తరువాయి

భారత్‌కు చెందిన బాధ్యతారాహిత్య మీడియా నుంచి వస్తున్న ప్రకటనలు తమను తప్పనిసరిగా స్పందించేలా చేస్తున్నాయని చెప్పారు. ఇటీవల లీకైనట్లు చెబుతున్న పత్రాల్లో భారత్ కొన్ని చోట్ల కచ్చితంగా దాడులు చేయబోతున్నట్లు తెలిసిందని అన్నారు.భారత్‌తో యుద్ధం విషయానికి వస్తే తాము అంకెల బలం మాయలో పడబోమని, ప్రజల మద్దతుతో తమ సంప్రదాయ అణు బలంతో పూర్తిస్థాయిలో స్పందిస్తామని ఖలీద్ జమాలీ వ్యాఖ్యానించారు. కాగా పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో దాడి చేసి 26 మంది అమాయకుల ప్రాణాలు తీశారు. ఈ ఘటన ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ ఉగ్రవాదులంతా పాక్ జాతీయులని తేలింది.అందులో ఒకడిని ఆ దేశ మాజీ పారా కమాండోగా గుర్తించారు. ఇక ఈ ఉగ్రదాడికి ప్రతీకారంగా ఇప్పటికే సింధుజలాల ఒప్పందాన్ని నిలిపివేసి ఇస్లామాబాద్‌కు భారత్ కోలుకోలేని షాక్ ఇచ్చింది. ఉగ్రవాదులు, ఆ మూకలకు మద్దతు ఇచ్చే వారిపై చర్యలు తీసుకొనే విషయంలో భద్రతా దళాలకు ప్రధాని మోదీ పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. ఎక్కడ, ఎప్పుడు ఎలా దెబ్బకొట్టాలో వారే నిర్ణయిస్తారన్నారు.ఈ నేపథ్యంలో సైనిక చర్య కూడా ఉంటుందన్న ఆందోళనతో యుద్ధం వస్తే తాము అణ్వాయుధాలు వాడతామంటూ పాక్ ప్రకటనలు గుప్పిస్తోంది. గత వారం ఆ దేశ రైల్వేశాఖ మంత్రి హనీఫ్ అబ్బాసీ మాట్లాడుతూ.. తమ వద్ద ఉన్న ఘజన్నవీ, ఘోరీ, షహీన్ క్షిపణులు, 130 అణ్వాయుధాలు భారత్ కోసమే ఉంచినట్లు వ్యాఖ్యానించారు.

## తుపాకీతో అమాయకులను చంపేవారితో చర్చల ప్రసక్తే లేదు

మొదటి పేజీ తరువాయి

తుపాకీతో అమాయకులను చంపేవారితో చర్చలు ఉండవన్నారు. నక్సల్ హింసలో ఎందరో నాయకులు, పోలీసులు, అమాయక గిరిజనులు చనిపోయారన్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టులపై నిషేధం విధించిందే కాంగ్రెస్ పార్టీయేనని చెప్పారు. తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టుకున్న వాళ్లతో చర్చలు ఉండవన్నారు. కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ సహా ఎంతో మంది నాయకులను మందుపాతరలు పెట్టి చంపారు. అమాయక గిరిజనులను ఇన్‌ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చిచంపి ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చారు. అందువల్ల తుపాకీ వీడనంత వరకు వారితో చర్చల ఊసే ఉండదని స్పష్టం చేశారు.పాస్‌పోర్టు లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నామన్నారు. పాకిస్థాన్ పౌరులను గుర్తించి వెనక్కి పంపే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనని, వారు కేంద్రంతో సహకరించాలన్నారు. రోహింగ్యాలపై కాంగ్రెస్ తన వైఖరి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వ కులగణన నిర్ణయం చారిత్రాత్మకమని తెలిపారు. దానిని కాంగ్రెస్ విజయంగా చెప్పుకోవడం విడ్డూరమన్నారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# మామ పెళ్లికి వచ్చి బాలుడు మృతి

**తెలంగాణ వీణ/ చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో మేనమామ పెళ్లికి వచ్చి ఎనిమిది ఏండ్ల బాలుడు హార్వెస్టర్ కింద పడి మృతి చెందాడు చిన్న శంకరంపేట్ మండల్ శాలిపేట గ్రామానికి చెందిన.మాలే హర్షిత్.(8) తల్లిదండ్రులతో కలిసి మేనమామ పెళ్లి వేడుకలకు ఆరు రోజుల ముందు ఇబ్రహీంపూర్ కు వచ్చారు పెళ్లి వేడుకలు మూడు రోజుల క్రితం మూగయ్యగా మేనమామ ఇంట్లో ఉన్నాడు ఇవల్ల ఉదయం ఇంటిదగ్గర సి సి రోడ్డు మీద హార్వెస్టర్ రివర్స్ తీస్తున్న క్రమంలో వెనుక ఉన్న హర్షిత్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు



# కొద్దిపాటి వర్షానికే నాచారం డివిజన్లో రోడ్లపై నిలిచిపోయిన వర్షపు నీరు...

## ఇబ్బందులకు పడుతున్న కాలనీ వాసులు..

**తెలంగాణ వీణ/నాచారం:**

కొద్దిపాటి వర్షానికే నాచారం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లన్నీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. కాలనివాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్న ప్రజల అవస్థలు, కష్టాలు తీరట్లేదు. ప్రభుత్వాలు మారిన ప్రతినిధులు ప్రజాసమస్యలపై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్న తీరు ప్రజలకు కష్టాలను కలిగిస్తుంది అని పలు కాలనివాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి పనులు ప్రారంభించి కాలనీవాసులని ఈ భారీ నుండి కాపాడాలని కాలనీవాసులు కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మురళి, పోతగాని గోపాల్ గౌడ్, మహేష్ యాదవ్,ప్రకాష్ యాదవ్,అజీజ్, అజర్, నాసిమ్, పెంటయ్య, శివ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య

**కృష్ణ తెలంగాణ వీణ**

ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్) ని కేంద్రం ప్రభుత్వం కేటాయించిన్నట్లు మండల ఏఓ సుదర్శన్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టిందన్నారు.

భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నిర్మించబడుతుంది. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరములను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడి ని కేటాయించడం జరుగుతుందన్నారు.ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదు. కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుంది.పిఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సంబంధిచిన పథకాలు అయిన రైతు భరోసా రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదని రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు మీ ఆధార్ మరియు భూ యాజమాన్య పాస్ పుస్తకము ఆధార్ కు లింక్ చేయబడిన మొబైల్ నెంబరు తీసుకొని సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలిపారు.

# నేటి నుంచి సమ్మర్ క్యాంపు ప్రారంభము

## - మండల విద్యాధికారి బషీర్ అహ్మద్

**అచ్చంపేట,మే 04. తెలంగాణ వీణ**

జిల్లా పరిషత్ పాఠశాల లింగాల లో సమ్మర్ క్యాంపు తేది మే 05 నుండి మే 19 వ తేది వరకు ఉంటుంద నీ మండల విద్యాధికారి బషీర్ అహ్మద్అన్నారు .సమయం ఉదయం 8 గంటల నుండి 11గంటల వరకు ఉంటుంది.

ఈ వేసవి శిబిరంలో కమ్యూనికేషన్ స్కిల్స్, డాన్స్, ఇండోర్ గేమ్స్, బేసిక్ మ్యాథ్స్ స్కిల్స్, ఆర్ట్, క్రాఫ్ట్ తదితర అంశాల్లో మెళుకువలు నేర్పిస్తారు. 6 నుండి 9 వ తరగతి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సింగరేణి కార్మికుడి కుమారుడికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్

**తెలంగాణ వీణ/తార్నాక:**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రామకృష్ణాపూర్ పట్టణం లో ఆర్కే పై సింగరేణి గనిలో కార్మికుడిగా పని చేసినటువంటి తోట సదానందం విజయలక్ష్మి దంపతుల కుమారుడైనటువంటి తోట శ్రీనివాస్ కి ఉస్మానియా యూనివర్సిటీ లో డాక్టరేట్ పొందడం జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో "డిజైన్ అండ్ డెవలప్మెంట్ ఆఫ్ కోఆర్డినేటెడ్ కంట్రోల్ ఆఫ్ మల్టీ లెవెల్ ఇన్వెర్టర్స్ ఇన్ ఏ డిస్ట్రిబ్యూటెడ్ ఎనర్జీ సిస్టం" అనే ఏరియాలో ప్రొఫెసర్ పి సతీష్ కుమార్ మరియు ప్రొఫెసర్ కె కృష్ణవేణి పర్యవేక్షణలో పరిశోధన పూర్తిచేసి గౌరవ డాక్టరేట్ పొందడం జరిగింది. కుటుంబ సభ్యులు మరియు పలువురు విద్యార్థులు ,స్నేహితులు శ్రీనివాసుని అభినందించడం జరిగింది.





# దేశవ్యాప్త కుల గణన చరిత్రాత్మక నిర్ణయం

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**తెలంగాణ వీణ మోత్కూరు మే 04**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య మోత్కూరు మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనగణనలో భాగంగా కుల గణన చేపట్టాలన్న కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశ కులగణన చరిత్రపుటల్లో నిలిచిపోనుందని కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తర్వాత ప్రతిపక్ష పార్టీలు రాజకీయ నాటకాలకు తెరలేపుతున్నారని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి కుట్రలు కుతంత్రాలు చేశారు. ముస్లింలందరినీ బీసీల్లో చేర్చారు దేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ప్రజలను మతం పేరుతో విడగొడుతూ మతఘర్షణలు సృష్టించిన కాంగ్రెస్ పార్టీ కులాల పేరుతోనూ సమాజాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలపై, బీసీలపై కపట ప్రేమను చూపించడం ఒక్కటే కాదు వీలు చిక్కినపుడల్లా విషం కక్కిన సందర్భాలు కూడా చరిత్రలో ఎన్నో ఉన్నాయన్నారు. ఎస్సీ అయిన రామ్నాథ్ కోవింద్ ని ఎస్టీ అయిన ద్రౌపది ముర్మని రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించినపుడు వ్యతిరేకించి తమ పార్టీ అభ్యర్థులను బరిలో దింపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, ఏనుగు జితేందర్ రెడ్డి, గౌరీ శ్రీనివాస్, పోచం సోమయ్య, రాదరపు మల్లేశం, బండ నరసింహ, కొంపల్లి గణేష్, కంచర్ల సోమిరెడ్డి, లేల్లల బాల నరసయ్య, గుంటి సతీష్, పైల్ల సతీ




# వరి ధాన్యాన్నికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు రూ,లక్షా ఆస్తినష్టం

**పెద్ద కొత్తపల్లి. మే 04. తెలంగాణ వీణ**

నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండల పరిధిలోని వెన్న చర్ల గ్రామంలో మహిళ రైతు వస్త్రాల నారమ్మ భర్త వస్త్రాల మాసయ్య అనే వ్యక్తి తమ పొలంలో పండించిన వరి ధాన్యాన్ని కలంలో బస్థాల్లో నిల్వ ఉంచారు.అయితే గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం సాయంత్రం నిప్పంటించి ధ్వంసం చేశారు.దీంతో 40 క్వింటాల్స్ వరి ధాన్యం సుమారు రూ, లక్ష ఆస్తి నష్టం జరిగిందని బాధిత మహిళ రైతు నారమ్మ పేర్కొంది.ఎవ్వరో గిట్టని వారే చేసిన పని అని బాధితురాలు అనుమానం వ్యక్తం చేస్తూ పెద్ద కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో బాధితురాలు నారమ్మ ఫిర్యాదు చేసింది.పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాళ్లవానతో రైతులకు ఇబ్బంది మండలంలో వడగండ్ల వాన, వర్షానికి తడిసి ముద్దయిన వడ్లు

**తెలంగాణ వీణ/ చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో ఉన్నటువంటి, చందాయిపెట్, మక్కారాజ్ పెట్, పోతనపల్లి, కసన్ పల్లి, పెద్ద్ శివనూర్ గ్రామాలలో ఆదివారం సాయంత్రం వడగళ్ల వాన పడడంతో కల్లాలో ఎండబెట్టిన వడ్లు పూర్తిగా తడిసి, వర్షానికి కొట్టుకుపోయాయి, దీంతో రైతులు లబోదిబోమంటున్నారు, నోటికి వచ్చిన పంట ఇలా వర్షానికి కొట్టుకపోవడంతో నష్టపోతున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం, వ్యవసాయ అధికారులు, స్పందించి తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి, కొట్టుకుపోయిన వడ్లను, పంటలను, క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారం ఇవ్వాలని రైతులకు కోరుతున్నారు.





# బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ సలహా దారునిగా కోసరాజు లక్ష్మణ్

**తెలంగాణవీణ ,హైదరాబాద్**

బ్యాట్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ మీడియా కో ఆర్డినేటర్ వెంకట రమణా రెడ్డిలు శనివారం రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి, తెలంగాణ బ్యాట్ అధ్యక్షులు దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు వారికి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బ్యాట్మింటన్ క్రీడాభివృద్ధికి మరింత కృషి చేస్తామని, క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన చర్యలపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీతో పాటు స్పోర్ట్స్ అకాడమీ లను క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఘట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధితో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీకి తన వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో బ్యాట్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఈవెంట్స్ అండ్ ప్రోటోకాల్ యువిఎన్ బాబు తదితరులు ఉన్నారు.



# అభినయ శ్రీనివాస్ కు గద్దర్ ఐకాన్ 2024 అవార్డ్

**తెలంగాణ వీణ మోత్కూరు మే 04**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం ఉస్మానియా క్యాంపస్ లో ఉదయించిన కిరణమా వంటి ఉద్యమ గీతాన్నిరాసి యావత్ తెలంగాణ ఉద్యమాన్ని ఉగ్రూతలూగించి మలిదశ తెలంగాణ సాంస్కృతికోద్యమంలో కీలక భూమిక పోషించిన మోత్కూర్ వాసి అభినయ శ్రీనివాస్ కు గద్దర్ ఐకాన్ -2024 అవార్డు దక్కింది. హైదరాబాదులోని బిర్లా మందిర్ ప్రాంగణంలోని భాస్కర్ ఆడిటోరియంలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన సాయి అలేఖ్య ఫౌండేషన్ వారి 32వ వార్షికోత్సవ కార్యక్రమంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అభినయ శ్రీనివాస్ కు అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి, తెలంగాణ టూరిజం శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, అవార్డులో కమిటీ అధ్యక్షురాలు అలేఖ్య పలువురు తెలంగాణ రచయితలు గాయకులు అశేష సంఖ్యలో హాజరై ఉద్యమ సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్ ను అభినందించారు.



# నాయినేనిపల్లి మైసమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

**పెద్ద కొత్తపల్లి,మే 04. తెలంగాణ వీణ**

మండల పరిధిలోని నాయినేని పల్లి మైసమ్మ తల్లి ఆలయానికి భక్తులు పోటెత్తారు.ప్రతి ఆదివారం తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి భక్తులు ప్రత్యేక వాహనాల్లో తరలి వచ్చారు.కోరిన కోర్కెలు తీర్చే మైసమ్మ తల్లి కి బోనం కుండలో నైవేద్యం వండి ప్రత్యేకంగా అలంకరించి, కోళ్లు, పొట్టేలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో మైసమ్మ తల్లి ఉత్సవాలు జరిగాయి.



# ప్రభుత్వ హాస్పిటల్ లో శిథిలా వ్యవస్థకు చేరిన వాటర్ ట్యాంక్

**అచ్చంపేట, మే 04. తెలంగాణ వీణ**

లింగాల మెజర్ గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గ్రామానికి సరఫరా అయ్యే త్రాగునీటి వాటర్ ట్యాంక్ శిథిలా వ్యవస్థకు చేరడంతో వాటర్ ట్యాంక్ పెచ్చులు ఊడుతుంది . అదేవిధంగా అందులో వాటర్ కూడా ఉండడం నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని. గ్రామం ప్రజలు కోరుతున్నారు.



# నవ వధువు ఆత్మహత్య

**తెలంగాణ వీణ న్యూస్ హుజూర్నగర్ :**



తల్లిదండ్రులను వదిలి వెళ్లలేక నవ వధువు ఆత్మహత్య, హుజూర్ నగర్ పట్టణానికి చెందిన షేక్ ఖసీంబీ తన కుమార్తె అగు షేక్ మహబూబి , హసీనా (19 సం.రాలు) ను తేదీ 30.4.25 రోజున చింతలపాలెం గ్రామానికి చెందిన షేక్ యూసఫ్ కు ఇచ్చి వివాహం చేయగా తేది 3.5.25 రోజున తన భర్త తో కలిసి పుట్టింటికి వచ్చింది.తేదీ 4.5.25 రోజున ఉదయం 9.30 గంటల సమయంలో మృతురాలు బాత్ రూం లో స్నానానికి వెళ్లి ఇనుప కడ్డీకి ఉరి వేసుకుని

# గొల్ల కురుమలకు రెండు లక్షల నగదు బదిలీ అమలు చేయాలి

**సొసైటీ ఎన్నికలు పశుసంవర్ధక శాఖ ఆధీనంలోనే నిర్వహించాలి.**

**జిఎంపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్**

**మహబూబాబాద్/ప్రతినిధి/ మే4తెలంగాణ వీణ**

ప్రభుత్వం గొల్లకురుమలకు 2లక్షల నగదు బదిలీ ద్వారా రెండోవిడుత గొర్రెల పంపిణీ చేస్తామని ఇచ్చిన హామినిచ్చి అమలు చేయాలని గొల్ల కాపర్ల గ్రామీణసహకార సంఘాలకు ఎన్నికలు పాత పద్ధతిలోని పశు సమర్ధక శాఖ ద్వారానే ఎన్నికలు జరపాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజు గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా కమిటీ సమావేశం మహబూబాబాద్ జిల్లా కేంద్రం సంఘం కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ హాజరై మాట్లాడుతూ.గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేసినట్టే నేటి కాంగ్రేస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గొల్ల కురుమలకు 2 లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా హామీని నెరవేర్చకుండా పాత ప్రభుత్వం అడుగుజాడల్లో నడుస్తుంది. అవినీతి సాకుతో నేటి ప్రభుత్వం గొర్రెలివ్వకుండా డి.డి.ల డబ్బులు రిటర్న్ ఇవ్వడం విడ్డూరంగా ఉంది. పశువైద్యశాలల్లో ఎలాంటి మందులు అందుబాటులో ఉండటంలేదు.రెండేండ్ల నుండి కనీసం నట్టల మందులు కూడా ఇవ్వటంలేదు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీరోజు వీధి కుక్కల దాడులు,రకరకాల ప్రమాదాల్లో గొర్రెలు చనిపోతున్నాయి.గొర్రెల కాపరులపై రాష్ట్ర వ్యాప్తంగా ఫారెస్టు అధికారుల దాడులు పెరుగుతున్నాయి.రైతు భీమా ఉందనే కారణం చూపి ప్రమాదవశాత్తు మరణిస్తున్న గొర్రెల కాపరులకు ఎక్స్గ్రేషియో ఇవ్వడంలేదు.రోజురోజుకు గొర్రెల దొంగతనాలు పెరిగిపోతున్నాయి. గొల్లకురుమల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం లేదు. ఇప్పటికీ పశుసంవర్ధక శాఖకు ప్రత్యేక మంత్రి లేరు. ముఖ్యమంత్రి దగ్గరే ఆ శాఖ ఉండటంతో ఎవరిని కలిసే అవకాశం ఇవ్వటం లేదు. శాఖకు శాశ్వత డైరెక్టర్ను, ఇతర అధికారులను నియమించడంలేదు. సమస్యలను ఎవరికి మొర పెట్టుకోవాలో అర్థం కాని స్థితిలో గొర్లకాపరులున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురి అవుతున్నారూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని, లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జి.ఎం.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్,జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య,గంద్రకోటి కుమార్, దూదిమెట్ల మోహన్ రావు, చిత్తారి సోమన్న,ఆమడగాని రఘు,శ్రీను,తండ మహేష్,గజ్జి మల్లేష్,సత్తి,ధోని, కొమ్మనబోయిన వెంకన్న, రాజు,దేవనబోయిన మల్లేష్, సోమన బోయిన లింగయ్య, నదునూరి లింగయ్య శంకర్, కొండ రాము,బయ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్ర భారతిలో ఘనంగా భగీరథ జయంతి ఉత్సవాలు

**ముఖ్య అతిధులుగా**

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్**


**చండూరు/హైదరాబాద్ మే 4 తెలంగాణ వీణ:**

భగీరథుడు మహా జ్ఞాని. పరోపకారానికి పెట్టింది పేరు. దీక్షకు, సహనానికి ప్రతిరూపం. ఎంత కష్టాన్నయినా లెక్కచేయకుండా, అనుకున్నది సాధించేవారిని భగీరథునితో పోలుస్తారు. ఎవరైనా కఠోర పరిశ్రమ చేసి దేన్నయినా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశారని చెప్పుకుంటాం. కారణం భగీరథుడు ఎంతో కష్టపడి దివి నుండి గంగను భువికి తీసుకొచ్చాడు. అసలు భగీరథుడు గంగను ఆకాశం నుండి ఎందుకు తీసుకురావలసివచ్చిందో, దాని వెనుక ఎంత కఠోర శ్రమ దాగి ఉంది.సగర చక్రవర్తికి ఇద్దరు భార్యలు పెద్ద భార్యకు అసమంజుడు జన్మించాడు. చిన్న భార్యకి అరవైవేలమంది కొడుకులు పుట్టారు. అసమంజుని కొడుకు అంశు మంతుడు.సగరుడు 99 అశ్వమేధ యాగాలు పూర్తయి నూరవ యాగం నిర్వహిస్తున్నాడు. నూరు యాగాలు పూర్తిచేసినవారు దేవలోకానికి రాజయ్యే అర్హత పొందుతారు. అందుకే ఎవరు నూరు యాగాలు పూర్తి చేయబోతున్నారు అని తెలిసినా ఇంద్రుడికి తన పదవి ఎక్కడ పోతుందో అని భయం. అందుకే సగరుని నూరవ యాగం సక్రమంగా పూర్తి కాకుండా చేయాలనుకున్నాడు. యాగాశ్వాన్ని పాతాళంలో తపస్సు చేసుకుంటున్న కపిల మహర్షి దగ్గర కట్టేశాడు.సగరుని కొడుకులు యాగాశ్వాన్ని వెతుక్కుంటూ బయల్దేరారు. చివరికి పాతాళంలో దొరికింది. కపిల మహర్షే దాన్ని తనవద్ద కట్టేసుకున్నాడని అపోహపడ్డారు. ఆ మహామునితో అసభ్యంగా మాట్లాడారు. ఆ అరుపులకు కపిలమహర్షి తపస్సుకు భంగం కలిగింది. ఆయన కోపంగా కళ్ళు తెరిచేసరికి ఆ కళ్ళలోంచి అగ్నిజ్వాలలు వచ్చాయి. అవి సగరపుత్రులను భస్మం చేశాయి.యాగాశ్వం కోసం వెళ్ళిన కుమారులు ఎంతకూ తిరిగిరాకపోవడంతో మనుమడు అంశు మంతుని పంపాడు. అంశుమంతుడు పాతాళంలో చితాభస్మపు గుట్టను చూసి బాధపడ్డాడు. వారి ఆత్మలను ఊర్ధ్వ లోకాలకు పంపాలని ఉదకం చిలకరించబోతోంటే అశరీరవాణి "అంశు మంతా మామూలు జలంతో వారి ఆత్మలు ఊర్ధ్వ లోకాలు చేరవు. పవిత్ర గంగాజలంతో మాత్రమే సద్గతి పొందుతారు" అంటూ పలికింది.

అంశుమంతుడు నిట్టూర్చి అక్కణ్ణించి వెళ్ళిపోయాడు.

సగరుని తర్వాత అంశుమంతుడు రాజయ్యాడు. తర్వాత దిలీపుడు రాజ్యాన్ని పాలించాడు. దిలీపుడు మరణించడంతో అతని కొడుకు భగీరథుడు పిన్న వయసులోనే రాజయ్యాడు. అప్పటివరకూ భస్మం అయిన రాజకుమారులకు సద్గతి కలగలేదు.చిన్నవాడైన భగీరథుడు తల్లి చెప్పగా విషయం తెలుసుకున్నాడు. పవిత్ర ఆకాశగంగను భువికి తెస్తానని తల్లితో చెప్పాడు. వెంటనే బ్రహ్మదేవుని తలచుకుంటూ కఠోర తపస్సు చేశాడు.బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై భగీరథా, నీ కఠోర దీక్ష అమోఘం.నీ కోరిక నెరవేరుతుంది. అయితే, ఆకాశం నుండి మహోధ్రుతంగా కిందికి దూకుతుంది గనుక అది తిన్నగా భూమ్మీద పడితే కష్టం. పరమేశ్వరుని ప్రసన్నం చేసుకో, అప్పుడే ఆకాశగంగను నియంత్రించడం సాధ్యమౌతుంది.." అన్నాడు.

భగీరథుడు మరోసారి శివుని గురించి తపస్సు చేశాడు. శివుడు ప్రసన్నుడై భువి నుండి దివికి ఉరుకుతున్న సురగంగకు తన జటాజూటాన్ని ఆధారంగా చేశాడు. దాంతో ఆకాశగంగ శివగంగగా మారి,




అక్కణ్ణించి భువికి దూకింది. భగీరథుని వెంట పరుగులు తీసి "భాగీరథి" అయింది. జహ్నుముని ఆశ్రమంలో చిందులు వేసింది.అది చూసిన జహ్నుముని గంగను అమాంతం తాగేశాడు. అది చూసి కలవరపడిన భగీరథుడు "గంగను వదలమని" ప్రాధేయపడగా జహ్నుముని చెవిలోంచి వదిలాడు. అందుకే గంగను "జాహ్నవి" అంటారు. అక్కణ్ణించి మళ్ళీ భగీరథుని వెంట పరుగులు తీసి పాతాళం చేరి "పాతాళగంగ" అయింది.

ఆవిధంగా భగీరథుని మహా దీక్షతో గంగానది, పాతాళం చేరి సగరపుత్రుల చితాభస్మంమీద ప్రవహించి వారికి సద్గతులు కలిగించింది.

సగరుల ఆరాధ్య దైవం భగీరథ మహర్షి.భగీరథ జయంతి వేడుకలు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించడం గొప్ప శుభ పరిమాణం అని సగర జాతి ఔనత్యానికి గర్వకారణం అని కొనియాడారు.

ఆదివారం రవీంద్ర భారతిలో ఏర్పాటుచేసిన భగీరథ జయంతి ఉత్సవాలకు సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పర శేఖర్ సగర ఆధ్వర్యంలో నిర్వహించిన భగీరథ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

మొదటగా శేఖర్ సగర మాట్లాడుతూ మా యొక్క సగర జాతిని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని సమాజంలో మాకంటూ ఒక గుర్తింపు ఏర్పాటు చేయాలని కార్మిక సంఘం కా కార్పొరేషన్ ఏర్పాటుచేసి దానికి సగరులని చైర్మన్ గా నిర్వహించాలని, నగరంలో భగీరథ మహర్షి విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి మాట్లాడుతూ భగీరథుడు గోర తపస్సుతో దివి నుండి భువికి గంగను తెచ్చిన వాడు అని, భగీరథంశంలో పుట్టిన మీరు చాలా గొప్పవారు కొనియాడారు. అన్ని రంగాలలో మీరు ముందు ఉండాలని, రాజకీయంగా ప్రజలలో చర్చుకపోవాలి రాబోయే రోజులో ఎమ్మెల్యేలు గెలుపొందాలని వారు మాట్లాడారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ బీసీ కమిషన్ చైర్మన్ ఒకలాభరణం కృష్ణ మోహన్ , మాజీ అదనపు కలెక్టర్ చీరల శ్రీనివాస్ సగర తో పాటు సగర సంఘం అధ్యక్ష కార్యదర్శులు వివిధ జిల్లాల నుంచి గ్రామాల నుండి వచ్చిన సగర బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్నికి హాజరయ్యారు.

# తెలంగాణ రాష్ట్ర ఎం ఎల్ సి గోరేటి వెంకన్న నీ

**- కలిసిన మర్రికల్ గ్రామ నాయకులు**

**పెద్ద కొత్తపల్లి,మే 04. తెలంగాణ వీణ**

తెలంగాణ రాష్ట్ర ఎం ఎల్ సి గోరేటి వెంకన్న ని మరియు పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ని కోడేర్ మండల పరిధిలోని బావాయిపల్లి గ్రామం లో మర్యాదపూర్వకంగా కలిసి మరికల్ గ్రామ సమస్యల గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు మడ్డి ఇమాన్ గౌడ్ ఎండి అబిబ్ మరోజు నరేంద్ర చారి ఎండి నిరంజన్ పుట్ట చిన్నయ్య మారేడు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# బొడ్రాయి ప్రతిష్ట ,పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ నాయకులు పోతుగంటి భరత్ ప్రసాద్

**అచ్చంపేట,మే 04. తెలంగాణ వీణ**

అచ్చంపేట పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ మహా త్రిపుర సుందరి స్వరూపమైన గ్రామ బొడ్రాయి నాభిశిల పున: ప్రతిష్ట , పోచమ్మ అమ్మవారి ఆలయ పున : నిర్మాణం విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న..నాగర్ కర్నూల్ భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ నాయకులు పోతుగంటి భరత్ ప్రసాద్ .బొడ్రాయి ప్రతిష్ట ,పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రజలు అందరు సుఖ సంతో షాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి నాయకులు మంగ్య నాయక్ బాలాజీ , రేణయ్య , సైదులు యాదవ్ , శ్రీను నాయక్,పత్య నాయక్, రమేష్, రాం చంద్రయ్య, శ్రీనివాస్ గౌడ్, రంగినేని రవీందర్, శివ చంద్ర, నరేష్, ఖలీల్, అఖిల్ , అనిల్ , వెంకటేశ్, శ్రీను భీమయ్య, నవీన్,సైదులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన

**కాంగ్రెస్ యువ నాయకులు మడ్డి ఇమాన్ గౌడ్**

**అచ్చంపేట, మే 04. తెలంగాణ వీణ**

బల్మూర్ మండలం బాణాల గ్రామానికి చెందిన షేక్ మహిమూద్ వారి ఆహ్వానం మేరకు కుమారుడు షేక్ మాజ్ వివాహానికి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు మడ్డి ఇమాన్ గౌడ్ ఎండి హబీబ్ మారోజు నరేంద్రచారి ఎండి నిరంజన్ పుట్ట చిన్నయ్య మారేడు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# గౌతమ బుద్ధుని 2569వ జయంతిని పురస్కరించుకొని కరపత్రాలను ఆవిష్కరణ

**హుజురాబాద్ 04 మే తెలంగాణ వీణ**

గౌతమ బుద్ధుని 2569వ జయంతిని పురస్కరించుకొని ఈరోజు హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద సందేల వెంకన్న ఆధ్వర్యంలో చలో బుద్ధగయ మరియు వడకాపూర్ దూళికట్ట లో నిర్వహించు బుద్ధుని జయంతి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించడమైనది ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న చందుపట్ల జనార్ధన్ మహాత్మ జ్యోతిబాపూలే గౌరవాధ్యక్షులు మరియు కామెర లక్ష్మణ్ బోధి మాట్లాడుతూ ఈనెల 12న వాడుకాపూర్ ధూళికట్ట మరియు ఈనెల 20న బీహార్ రాష్ట్రంలోని బుద్ధగయలో నిర్వహించు బుద్ధుని జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరినారు గౌతమ బుద్ధుడు మానవులు నీతితో మెలగాలని నిజాయితీతో జీవించాలని అహింసా మార్గాన్ని పాటిస్తూ దుఃఖ రహిత సమాజాన్ని నిర్మించడమే తన అంతిమ లక్ష్యం అని తన జీవితాన్ని ధారబోసిన ప్రపంచ జ్ఞాని మేధావి శాంతికాముకుడు గౌతమ బుద్ధుడని పేర్కొన్నారు ఆనాటి చక్రవర్తి అయినటువంటి అశోకుడు గౌతమ బుద్ధుని ఆలోచన విధానాన్ని బలంగా నమ్మి తన భార్య ద్వారా బుద్ధిజాన్ని స్వీకరించిన అశోకుడు ఆనాటి నుండి రాజ్యము రక్తపాతం కాకుండా అహింసా విధమైనటువంటి పద్ధతిలో నడిపించడానికి మూల కారణము బుద్ధిజమే అని తెలియ చేసినారు అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు కూడా బుద్ధిజం లో ఉన్నటువంటి మానవ విలువలు నిజమైన విలువలని నమ్మి బౌద్ధ మతాన్ని స్వీకరించినటువంటి మహానుభావుడని తెలియ జేసి నారు కార్యక్రమంలో నాగెల్లి చంద్రారెడ్డి సొల్లు బాబు ఇల్లందుల సమ్మయ్య కట్కూరి రాజేందర్ రామ్ రాజేశ్వర్ కుక్క మూడు రాజేష్ తునికి సమ్మయ్య బొడిగె మల్లయ్య చొక్కాం మల్లికార్జున్ ఆకునూరి అచ్యుత్ సిరికొండ సమ్మయ్య ఏనూరి అశోక్ తదితరులు పాల్గొని విజయవంతం చేసినారు

తెలంగాణ వీణ
నిజం నిర్భయ తెలుస్తాం..
జనరల్
05 సోమవారం,మే 2025

# నీట్ పరీక్ష ప్రశాంతం

**పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాం..**

**2914 మంది విద్యార్థుల హాజరు..**

**61 మంది విద్యార్థులు గైర్హాజర్..**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్**

**నీట్ పరీక్ష కేంద్రాల సందర్శన**

**కరీంనగర్ బ్యూరో తెలంగాణ వీణ**

జిల్లాలో నీట్ పరీక్ష ప్రశాంతం గా నిర్వహించామని, ఈ మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.

ఆదివారం కరీంనగర్ బైపాస్ రోడ్ లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజీ, ఎస్ ఆర్ ఆర్ కాలేజీలో నీటి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు ఆయా చోట్ల ఎంత మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు.. ఏర్పాట్లు పకడ్బందీగా చేశారా.. ఏమైనా ఇబ్బందులు తలెత్తాయా... పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించారా... అని అధికారుల నుంచి కలెక్టర్ వివరాలు సేకరించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి సమయానికి చేరుకున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లోకి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ చేపట్టిన ప్రక్రియ గురించి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గదుల్లోకి వెళ్లి పరీక్ష తీరు.. వసతుల కల్పనను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీట్ పరీక్షకు ఏడు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 2975 మందికి 2914 మంది నీట్ పరీక్షకు హాజరయ్యారని, 61 మంది విద్యార్థులు హాజరు కాలేదని పేర్కొన్నారు. నీట్ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, ఈ మేరకు పకడ్బందీ చర్యలు చేపట్టామని తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు పరీక్ష జరిగిందని చెప్పారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక నోడల్ అధికారిని నియమించామన్నారు.

కలెక్టర్ వెంట నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, తహసిల్దార్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

**అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలన ..**

అదేవిధంగా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ వివిధ నీట్ పరీక్ష కేంద్రాలను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందితో ప్రత్యేకంగా వసతుల కల్పన.. విద్యార్థుల హాజరు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించారు. అన్ని వివరాలను






తెలుసుకున్నారు. పోలీసుల భద్రత..విద్యార్థుల బయోమెట్రిక్, తనిఖీలు.. వివిధ అంశాలను కనుక్కున్నారు. ఎక్కడా ఏలాంటి తప్పిదాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు అడిషనల్ కలెక్టర్ సూచించారు. నీట్ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా సాగిందని అడిషనల్ కలెక్టర్ పేర్కొన్నారు.

# మదనపల్లిలో ఫామ్ హౌస్ ను ప్రారంభించిన ప్రకాష్ గౌడ్

**శంషాబాద్. మే 4 తెలంగాణ వీణ .**

శంషాబాద్ లోని మదనపల్లి పి వన్ రోడ్డు పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన కె ఎస్ ఎల్ ఫామ్ హౌస్ ను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదివారం ప్రారంభించారు. సేవియా నాయక్. లాలూ నాయక్ నిర్మించిన ఫామ్ హౌస్ ను రంగారెడ్డి జిల్లా లంబాడ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఊమ్లా నాయక్ తో కలిసి ఆదివారం వైభవంగా ప్రారంభించారు. అన్ని హంగులతో ఫామ్ హౌస్ ఏర్పాటు చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఆధునిక హంగులతో .అందంగ. ఆహ్లాదకరంగా తీర్చిదిద్దిన సేవియా నాయక్. లాలూ నాయక్ లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నీరటి తన్వి రాజు ముదిరాజ్. సీనియర్ నాయకుడు కొడిగంటి చంద్రారెడ్డి తదితరులు హాజరయ్యారు.





# మంచిర్యాలపట్టణంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

**దండేపల్లి // మే-04 ( తెలంగాణ వీణ )**

మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల కార్పోరేషన్ కమిషనర్ శివాజీ మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని పలు వార్డుల్లో ..9వ వార్డు (రంగంపేట) లో 1.57 కోట్ల రూపాయలతో డ్రైన్స్ మరియు రోడ్డుల నిర్మాణానికి శంకుస్థాపన..17వ వార్డు బృందావన కాలనీలో 65 లక్షల రూపాయలతో డ్రైన్స్ మరియు రోడ్డుల నిర్మాణానికి శంకుస్థాపన..4వ వార్డు రాజరాజేశ్వర కాలనీలో 2.91 కోట్ల రూపాయలతో డ్రైన్స్ మరియు రోడ్డుల నిర్మాణానికి శంకుస్థాపన..3వ వార్డు (సూర్య నగర్ రోడ్ నెంబర్ 17) లో 2.70 కోట్ల రూపాయలతో డ్రైన్స్ మరియు రోడ్డుల నిర్మాణానికి శంకుస్థాపన.. హమాలివాడ హనుమాన్ టెంపుల్ నుండి తిలక్ నగర్ వరకు ఇరుపక్కల 2 కోట్ల రూపాయలతో డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన.. 1వ వార్డు (రాజీవ్ నగర్) లో 3.37 కోట్ల రూపాయలతో డ్రైన్స్ మరియు రోడ్డుల నిర్మాణానికి శంకుస్థాపన..హనుమాన్ టెంపుల్ దొరగారి పల్లె లో 2 కోట్ల రూపాయలతో డ్రైన్స్ మరియు రోడ్డుల నిర్మాణానికి శంకుస్థాపన..ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ మంచిర్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండడమే నా లక్ష్యమని అన్నారు..ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే సహాకారంతో మౌలాలి డివిజన్ లో పనులు ప్రారంభం

**మల్కాజిగిరి తెలంగాణ వీణ 04:**

మౌలాలి డివిజన్ లోని గాంధీ నగర్ లో రోడ్ పనులు మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మన ప్రియతమ నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ సాకారంతో మంజూరు కాబడ్డాయి మరియు ఈ పనులు సోమవారం నుండి ప్రారంభం కాబోతున్నాయి.

ఈ కార్యక్రమానికి 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకన్న, మంద భాస్కర్, చందు ,రవి ,సలీం, షకీల్, అజయ్ రమేశ్ ,అక్తార్ ,రాజేష్ , సాయి మరియు ఇతర కాంగ్రెస్ నేతలు పాల్గొని పనుల గురించి వాటి మంజూరు మరియు ప్రారంభం గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాలనివాసులు బొడ్డంపల్లి శ్రీనివాస్ గౌడ్(గాంధి నగర్ ప్రెసిడెంట్),అజీజ్ ఖాన్, వీరేందర్, సతీష్, సన్నీ, అలీ, ఫరీద్, శంకర్, యాదవ చారి, విజ్జిక్క మరియు ఇతర కాలనీవాసులు పాల్గొని కొన్ని సంవత్సరాల నుంచి ఇబ్బంది పడుతున్నామని హనుమంతన్న సహకారంతో పని ప్రారంభం అవుతుందని తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ధన్యవాదాలు చెప్పడం జరిగింది.



# పేదింటి మైనార్టీ ఆడబిడ్డ వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 21000 ఆర్థిక సాయం

**కల్వకుర్తి మే 4 తెలంగాణ వీణ**

కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని మక్తమాదారం గ్రామానికి చెందిన పేదింటి మైనార్టీ ఆడబిడ్డ వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 21000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించింది. ఆదివారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతుల మీదుగా ఎండి క్రైమ్ జెల్ బి దంపతుల కూతురు రిజ్వానా బేగంకు అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ పేదింటి ఆడపిల్ల వివాహానికి మేనమామల తానున్నాననే భరోసా కల్పించారు. మండలంలోని ఏపేదిట్లో వివాహం జరిగిన తన ట్రస్టు ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సులోచన సాయిలు మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి ఉప సర్పంచ్ గణేష్ నాయకులు సత్యనారాయణ గౌడ్ జాంగిర్ బిక్షపతి చందు చెన్నయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



# అతిథి అధ్యాపకులకు తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలి

**పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనం విడుదల చేయాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీకి వినతి**

**శాసనసభ్యులు కూచుకుల్లా రాజేష్ రెడ్డి- సీఎం దృష్టికి తీసుకెళ్తా**

**నాగర్ కర్నూల్ ,మే 04. తెలంగాణ వీణ**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 436 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 12 సంవత్సరాలుగా 1654 మంది అతిథి అధ్యాపకులుగా పనిచేస్తున్నారని తక్షణమే వారికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనాన్ని విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అతిథి అధ్యపక సంఘం నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ ఆదివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కి విన్నవించారు. అనంతరం నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల రాజేష్ రెడ్డి కి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ అధ్యాపకుల సమస్యల్ని సీఎం దృష్టికి తీసుకెళ్తా అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సానుకూలంగా స్పందించి వారు మాట్లాడుతూ మీ సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, మీకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. అనంతరం అతిథి ఆధ్యాపక సంఘం జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రామీణ పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చాలీ చాలని వేతనాలతో పనిచేస్తూ ఇతర ఉద్యోగులతో సరిసమానంగా మేము కూడా పని చేస్తున్నప్పటికి డిసెంబర్ నుంచి మార్చి వరకు వేతనాలు పెండింగ్లో ఉన్నాయి. వాటిని వెంటనే విడుదల చేస్తూ మరియు రెగ్యులర్ అధ్యాపకుల వల్ల డిస్టర్బ్ అయిన అతిథి అధ్యాపకులకు అడ్జస్ట్మెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మొన్న విడుదలైనా ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉన్నత ఫలితాలను సాధించేందుకు సాధారణ విద్యార్థుల సైతం అద్భుత ఫలితాలు సాధించేందుకు అహర్నిశలుగా శ్రమించామని అన్నారు. అతిధి అధ్యాపకుల బ్రతుకులు అధ్వానంగా మారాయని, కుటుంబాన్ని పోషించుకోలేక, ఉద్యోగం ఉంటుందో పోతుందో, అనే సందిగ్ధంలో, సతమతమవుతూ అరచేతుల్లో ప్రాణాన్ని పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ దినసరి కూలీలుగా కాలం వెళ్ళదీయాల్సిన దీన దుస్థితి తలచిందన్నారు.ప్రధానంగా ప్రస్తుతం మమ్మల్ని వెంటాడుతున్న రెండు సమస్యలు తక్షణమే పరిష్కరించగలరు. అధ్యాపకుల నియామకము తో డిస్టర్స్ అయ్యే వారిని సీనియారిటీ ప్రకారము మల్టీ జోనల్ ప్రకారం అడ్జస్ట్మెంట్ చేయడం.డిసెంబర్ నుంచి మార్చి వరకు పెండింగ్లో వున్న 04 నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలి.ఇప్పటికైనా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 1654 మంది అతిధి ఆధ్యాపకులను యధావిధిగా కొనసాగింపు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అతిథి అధ్యాపక సంఘం జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ, ఐదో మహిళా సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందికొండ గీత తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 6 నుండి రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు - ఎంపీడీవో ఏ ఆంజనేయులు

**నాగర్ కర్నూల్, మే 04. తెలంగాణ వీణ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన" రాజీవ్ యువ వికాసం" పథకానికి దరఖాస్తు చేసుకున్న దరఖాసుదారులకు ఈ నెల 6 నుండి 9వ తేదీ వరకు బ్యాంకులవారీగా తాడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఏ ఆంజనేయులు తెలిపారు. (1)తేదీ 06/05/2025 న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తాడూరు లబ్ధిదారులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు అదేవిధంగా (2)తేదీ 07/05/2025 %ాదీ×% నాగర్ కర్నూల్ కు సంబంధించిన లబ్ధిదారులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, (3)తేదీ 08/05/2025 తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆవంచకు సంబంధించిన లబ్ధిదారులకు, తేదీ (4)09/05/2025 న %ాదీ×% ఐతోల్ గ్రామ లబ్ధిదారులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడును ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసిన వారు ఒక సెట్ జిరాక్స్ కాపీ, మరియు ఒరిజినల్ సర్టిఫికెట్లు వెంట తీసుకొని ఇంటర్వ్యూకు హాజరుకావాలని తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు సంబంధించిన పై తేదీలను మండలంలోని ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులు దరఖాసుదారులకు తెలిపి ఇంటర్వ్యూలకు హాజరయ్యేటట్లు ప్రచారం చేయాలని ఎంపీడీవో సూచించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన

**- మాజీ ఎమ్మెల్యే గుర్క జయపాల్ యాదవ్**

**కల్వకుర్తి మే 4 తెలంగాణ వీణ**

కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామానికి చెందిన హనుమకొండ పెద్ద పరుషయ్య మృతి చెందాడు ఇట్టి విషయం స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు గుర్కా జైపాల్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా మృతునీ కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ నాయకుల ద్వారా 5000/- వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రామకృష్ణ మాజీ సర్పంచ్ పద్మ అంజి ఎండి ఖజా బాలగౌడ్ మల్లేష్ సురేందర్ రాము లక్ష్మణ్ ఎలిసా ఆంధ్రయ సాయిలు శ్రీనివాసులు కృష్ణ విష్ణు పాల్గొన్నారు



# బిజిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వేసవి శిబిరం

**మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**

**పెద్ద కొత్తపల్లి,మే 04. తెలంగాణ వీణ**

పెద్దకొత్తపల్లి మండలం దేవుని తిర్మలాపూర్,సాతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల తేదీ 5 నుండి 20 వ తేదీ వరకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిబిరం నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో 6వ తరగతి నుండి 9 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొనుటకు అర్హులనీ, ఇందులో కమ్యూనికేషన్స్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, డాన్స్ బేసిక్, మ్యాథ్స్, ఆర్ట్ క్రాఫ్ట్, యోగ, ఇండోర్ గేమ్స్ వంటి, వాటిలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ శిబిరంలో పాల్గొనుటకు వందమంది విద్యార్థిని విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తెలంగాణ వీణ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 04**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్,కళాశాల లో 2003–2004,బ్యాచ్ లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న, అధ్యాపకులు నాగయ్య, బి,ఎన్,రెడ్డి లు,మాట్లాడుతూ,గురువుల మాటలు విని ఆ రోజు చక్కగా చదువుకున్న విద్యార్థులు,నేడు వివిధ,రంగాలలో స్థిర పడి హాయిగా బ్రతుకుతున్నారని,10మందికి జీవనోపాధి కల్పిస్తున్నారని అన్నారు.అదే విధంగా ఆ నాడు విద్యార్థుల కు చదువుతో పాటు సమాజం,పట్ల కూడ అవగాహన కల్పించి,ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడాలని చెప్పడం జరిగిందని.ఈరోజు మా విద్యార్థులు తమకు తోచిన సహాయాన్ని అందిస్తూ అందరి మా నాన్నలు పొందుతున్నారని ఈరోజు మా విద్యార్థులను చాలా సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని,గర్వం గా ఉందని అన్నారు.అలాగే పాఠశాల పూర్వ విద్యార్థి ఎండి అబ్దుల్ అలీం మాట్లాడుతూ, మేము పాఠశాలలో చదువుకున్న రోజుల్లో,మా ఉపాధ్యాయులు చదువుతో పాటు,మమ్మల్ని,దండించి సరైన మార్గంలో నడిపారని అన్నారు.ఆ నాడు మా గురువుల మాటలు వినకపోతే ప్రస్తుత,సమాజంలో మా పరిస్థితి అగమ్య గోచరంగా తయారయ్యేదని అన్నారు.ఏదేమైనా ఆ నాటి గురువులు మాకు విద్య బుద్దులు నేర్పించి సరైన మార్గం లో నడిపించడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.అలాగే ఇప్పటి విద్యార్థులు గురువులు ఒక్క మాట అనగానే తల్లిదండ్రులకు చెప్పడం,ఎదురు తిరగడం పోలీస్ కంప్లైంట్ ఇవ్వడం వంటివి చేస్తూ తమ జీవితాన్ని సర్వ నాశనం చేసుకుంటున్నారని. అన్నారు. అలా కాకుండా గురువుల మాటలు విని తమ చదువు మంచిగా చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలు స్థిరపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు కోటయ్య,ప్రసాద్ వెంకట్ రెడ్డి,పూర్వ విద్యార్థులు శేషు,కృష్ణ,వెంకటేష్,పూర్ణ చందర్,ప్రదీప్, విజయ్ పాండు తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు పట్టుదలతో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలవాలి..
గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి..
లక్ష్యసాధనకు నిరంతరం శ్రమించాలి..
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
డెమొక్రటిక్ సంఘ సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని వీ కన్వెన్షన్ హాల్ లో గ్రామీణ మహిళ నాయకత్వ కార్యక్రమం కింద మహిళా సంఘం వార్షిక సమావేశం
హాజరైన ప్రముఖ సినీ నటి రెజీనా కసాండ్రా
పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు

**కరీంనగర్ బ్యూరో తెలంగాణ వీణ**

సహనానికి.. ఓర్పుకు మహిళలు మారుపేరూ అని, క్రమశిక్షణ పట్టుదల కృషి కటోర శ్రమతో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు.

డెమొక్రటిక్ సంఘ సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని బొమ్మకల్ బైపాస్ రోడ్ లో ఉన్న వీ కన్వెన్షన్ హాల్ లో ఆదివారం గ్రామీణ మహిళ నాయకత్వ కార్యక్రమం కింద మహిళా సంఘం వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రముఖ నటి డెమోక్రటిక్ సంఘ సహ వ్యవస్థాపకురాలు రెజీనా కాసాండ్రా, సంస్థ వ్యవస్థాపకుడు, సామాజిక కార్యకర్త ఎంఆర్ఎస్కే చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడారు. మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో ముందుండాలని పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న మహిళలు సమస్యలపై చక్కగా మాట్లాడాలని, వారు చెప్పిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలనీ, అప్పుడే నాయకులుగా రాణిస్తారని తెలిపారు. లక్ష్యసాధనకు నిరంతరం శ్రమించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలతో ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి, తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా గ్రామాల్లో అనాధికారికంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో ఆర్టీసీ బస్సుల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని, విద్యార్థులు మహిళలు వృద్ధుల సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. కోతులు, కుక్కలకు మానవులతో అనుబంధం ఎక్కువగా ఉంటుందని వాటిపై దాడులు చేయకుండా సంరక్షించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లాలోని మహిళా మణులు అందరూ మహాలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు మరింత చైతన్యవంతులు కావాలని, పురుషుల ప్రోత్సాహం లేకుండానే అన్ని రంగాల్లో ముందుకెళ్లేలా కృషి చేయాలని, ఆ దిశగా ప్రస్తుతం ముందడుగు పడుతున్నదని పేర్కొన్నారు. మహిళలు చైతన్యవంతులైనప్పుడే సమాజం చైతన్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం మహిళలు కృషి చేయాలని, ప్రైవేట్ పాఠశాలల పంపకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని తద్వారా ప్రభుత్వ పాఠశాలను ఆదరించాలని




సూచించారు. ప్రజాస్వామ్య విలువలను, మహిళా నాయకత్వాన్ని పెంపొందించడానికి లాభాపేక్షలేకుండా డెమోక్రటిక్ సంఘ సంస్థ కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాల్లో ఆ సంస్థ గ్రామాల్లో మహిళా సంఘాలను ఏర్పాటు చేస్తూ మహిళల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయడం శుభ పరిణామమని తెలిపారు. డెమొక్రటిక్ సంఘ సంస్థ ఏర్పాటు చేసిన మహిళా సంఘాలకు సైతం ప్రభుత్వం తరఫున తోడ్పాటు అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వీరికి సైతం స్కూల్ యూనిఫామ్ లు కుట్టే అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు.

ప్రముఖ నటి డెమోక్రటిక్ డెమొక్రటిక్ సంఘ సహ వ్యవస్థాపకురాలు రెజీనా కాసాండ్రా, సంస్థ వ్యవస్థాపకుడు ఎంఆర్ఎస్కే చైతన్య మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు అంటే స్టేజి మీద మాట్లాడం కాదన్నారు. ప్రజాస్వామ్యంలో అన్యాయాన్ని ఎదిరించడం తోపాటు సమస్యలపై గల మెత్తడమే లక్ష్యంగా మహిళలు ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. తమ సంఘం ఆధ్వర్యంలో గ్రామాల్లో మహిళా సంఘాలు ఏర్పాటు చేస్తున్నామని వారిలో చైతన్య నింపేందుకు ప్రత్యేక కార్యక్రమాల రూపొందిస్తున్నామని తెలిపారు. మహిళలకు నాయకత్వ లక్షణాలు పెంపొందించే దిశగా తమ సంస్థ ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. మహిళ నాయకత్వం మార్పుకు మార్గదర్శనమని పేర్కొన్నారు. మహిళలందరికీ రాజ్యాంగ ప్రజాస్వామ్య హక్కులను తెలపడంతో పాటు వారినీ అన్ని రంగాల్లో నిష్ణాతులను చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన దాదాపు 25 మంది మహిళా సంఘాల ప్రతినిధులు వివిధ సమస్యలు పలు అంశాలపై మాట్లాడారు. మహిళలు విన్నవించిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు సంస్థ ఫౌండర్ చైతన్య సినీనటి రెజీనా కసాండ్రా తదితరులు జిల్లా కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో డెమోక్రటిక్ సంఘ ట్రస్ట్ ప్రియ రాజీవ్, ప్రతినిధి షేక్ ఆయుబ్ అడిషనల్ డి ఆర్ డిఓ సునీత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన భాజపా నాయకులు

**తెలంగాణ వీణ వలిగొండ మండలం మే 04**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ వాస్తవ్యులు బుంగమట్ల వెంకటమ్మ, లక్ష్మయ్య ముదిరాజ్ ల కుమారుడు బుంగమట్ల మహేష్ ముదిరాజ్ శివానిల వివాహ మహోత్సవం ఆదివారం లింగారెడ్డి గూడెం గ్రామ సమీపంలో గల శుభం గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ మహోత్సవ కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త ,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ భాజపా మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్, సీనియర్ నాయకులు బంధారపు లింగస్వామి, శీలోజు శ్రీరాములు, దంతూరి సత్తయ్య, మైసోళ్ళ నరసింహ, బచ్చు శ్రీనివాస్, మాటూరి కృష్ణ, బుంగమట్ల మహేష్, రాస వెంకటేశం, కుంభం మహేష్ బిజెపి నాయకులు తదితరులు హాజరైనారు.



# నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య

**తెలంగాణ వీణ ఆలేరు మే 4**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయి గూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బీజాని బాలరాజు నూతన గృహప్రవేశానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ హాజరై మాట్లాడారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్

**తెలంగాణ వీణ ఆలేరు మే 4**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన సముద్రాల శ్రీనివాస్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పట్టణ శాఖ అధ్యక్షుడు గంగేష్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నరేందర్, కృష్ణ, రాజు, సోమయ్య,రమేష్, అరుణ తదితరులు పాల్గొన్నారు.



# వద్దే ఓబన్న ఆశయాలు సాధించాలి

## - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఐలయ్య

**తెలంగాణ వీణ ఆలేరు మే 4**

తొలితరం స్వతంత్ర సమరయోధుడు ఓపన్న, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి జీవితాంతం తోడుగా ఉండి అనేక పోరాటాలు చేసిన వ్యక్తి ఓబన్న అని వారి ఆశయాలను సాధించాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో వద్దే ఓబన్న విగ్రహాన్ని వారు ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల నుండి ఎదిగిన పోరాటయోధుడు ఓబన్న అని కొనియాడారు. అలాంటి మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన వద్దే ఓబన్న జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. వద్దెర జాతికే కాకుండా యావత్ తెలుగు ప్రజలకు వద్దే ఓబ్బనా జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత ఇరగదిండ్ల వెంకటేష్, సభాధ్యక్షులు వల్లపు ఉప్పలయ్య, జైపాల్, బొంతు సుధాకర్, రవి,వెంకటయ్య, గణేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కాంటలు కావాలంటే నెలలు గడిచేది

## మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి

**తెలంగాణ వీణ ఆలేరు మే 4**

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కొక్క రైతు వడ్ల కాంట కావాలంటే నెలలు నెలలు గడిచేదని కాంట అయినా పిదప డబ్బులు రావడానికి కూడా నెలలు పట్టేదని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్యగౌడ్ మదిభ్రమించి మాట్లాడుతున్నానన్నారు. రైతుల మీద ప్రేమ కోసం ఆలేరు అభివృద్ధి కోసం మాట్లాడడం లేదన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయి నెలలు కావస్తున్నప్పటికీ ఒక్కొక్క మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశకు వచ్చిందన్నారు. రైతుల ఖాతాలో డబ్బులు కూడా పడుతున్నాయి అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా లారీల కొరత రాకుండా అధికారులు చూస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గురించి మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్య గౌడ్ కి మాట్లాడే అర్హత లేదన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్లో ప్రజా ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేసి ధాన్యం తర్వాత కొన్న మూడు రోజుల్లోనే డబ్బులు రైతుల అకౌంట్లో జమ కావడం సంతోషకరమన్నారు. గతంలో రైతులు పండించిన సన్నధాన్యాన్ని కొనే నాధుడు లేక రైతులు అమ్ముకోవడానికి అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. కానీ ప్రజా ప్రభుత్వంలో సన్నధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనసు ఇస్తూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హెచ్చరించారు.

# లబ్ధిదారుల ఎంపిక వార్డు గ్రామ సభల్లోనే జరగాలి

**తెలంగాణ వీణ మోత్కూరు మే 04**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం వార్డు గ్రామ సభల్లో లబ్ధిదారుల ను ఎంపిక చేసి రాజకీయాలకు అతీతంగా ఇండ్లు లేని పేదలకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇండ్లులేని పేదలందరికి ఇండ్లు కట్టించి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో వందల్లో లబ్ధిదారులు ఉంటే పదుల్లో ఇండ్లు కేటాయించి ఇందిరమ్మ కమిటీల పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు ఇండ్లను ప్రకటించుకుంటూ ఇండ్లు లేని నిరుపేదలను విస్మరిస్తున్నారని విమర్శించ్చారు. గ్రామాలలో సభలుపెట్టి ఇండ్లు లేని నిరుపేదల నుండి ధరఖాస్తులు స్వీకరించి ప్రజాపాలన అందిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ప్రజల సమక్షంలో గ్రామ సభల్లో లబ్ధిదారుల ఎంపిక చేయాలన్నారు. గత పదెండ్లుగా ఇండ్లులేని పేదలు ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారని నిజాయితీగా అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనుకుంటే రాజకీయాలకు అతీతంగా గ్రామ సభల్లో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక బాధ్యత అధికారులకే అప్పగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పిట్టల చంద్రయ్య, సైదులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు పర్యవేక్షణ

## - పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

**కరీంనగర్ తెలంగాణ వీణ**

కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం జరిగిన నీట్ (%ఖ+%) పరీక్ష కొరకు ఏర్పాటు చేసిన పటిష్టమైన బందోబస్తు మరియు ట్రాఫిక్ నియంత్రణ చర్యలను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం స్వయంగా పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని ఈ క్రింది 07 పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ఫర్ ఉమెన్, ఉజ్వల పార్క్, కరీంనగర్. గవర్నమెంట్ ఎస్సార్ఆర్ డిగ్రీ %డ% పీజీ కళాశాల, కరీంనగర్.

గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్, కాశ్మీర్‌గడ్డ, కరీంనగర్.

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఎదురుగా: ఈనాడు కార్యాలయం, అలుగునూర్ గ్రామం. పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ, ఎదురుగా: ఈనాడు కార్యాలయం, అలుగునూర్. తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ %డ% జూనియర్ కాలేజ్ (బాలురు-1), విఐటిఎస్ ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్, బొమ్మకల్, కరీంనగర్. టీజీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్, శాంతి నగర్. ఈ పరీక్షా కేంద్రాల వద్ద ఫ్రిస్కింగ్, పెట్రోలింగ్, ఎస్కార్ట్ టీములు, స్పెషల్ యాక్షన్ టీములు మరియు ఫుట్ పెట్రోలింగ్‌తో సహా అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించడంతో పాటు, సిబ్బంది పనితీరును కూడా ఆయన స్వయంగా పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడటానికి అన్ని చర్యలు



తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

# మున్నూరు కాపు కులస్తుల సంక్షేమానికి కృషి

## - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు / తెలంగాణ వీణ**

ప్రస్తుత సమాజంలో కుల సంఘాల పాత్ర గణనీయంగా పెరిగిందని.. నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాల అభివృద్ధికి పక్షపాతం లేకుండా సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

పటాన్చెరు డివిజన్ పరిధిలోని మున్నూరు కాపు సంఘం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన.. పటాన్చెరు పట్టణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. పటాన్చెరు పట్టణంలో మెజార్టీ కుల సంఘాల భవనాల నిర్మాణాలకు సొంత నిధులను సైతం అందించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులను వారికి అండగా నిలుస్తామని తెలిపారు. కులం అంటేనే బలమని.. వారి వారి కులాలలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారి అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆడపిల్ల పెళ్ళిళ్లకు.. మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి కులంలోనూ వర్గాలు సహజమని.. అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, ఆదర్శ్ రెడ్డి, నర్రా బిక్షపతి, సంఘం నూతన అధ్యక్షులు బోజయ్య, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్ జన్మదిన వేడుకలు

**పాటన్ చెరు/ తెలంగాణ వీణ :**

ఆదివారంరోజు పటాన్చెరులో తన నివాసంలో మిత్రులు కార్యకర్తల మధ్యన అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. తన మిత్రులు పార్టీకార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు, ఈ సందర్భంగా టెలికం బోర్డు మెంబర్ కుమార్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



# దీక్షకు, సహనానికి ప్రతిరూపం భగీరథ మహర్షి

### సగరుల సమస్యల పరిష్కారానికి కృషి..

### కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి

### కరీంనగర్ కలెక్టరేట్లో ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

**కరీంనగర్ తెలంగాణ వీణ**


భగీరథ మహర్షి మహా జ్ఞాని అని పరోపకారానికి పెట్టింది పేరు అని.. దీక్షకు సహనానికి ప్రతిరూపం భగీరథ మహర్షి అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సగరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కరీంనగర్ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వం ఆధ్వర్యంలో సగరుల కులగురువైన భగీరథ మహర్షి జయంతినీ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటం వద్ద కలెక్టర్ జ్యోతిప్రజ్వలన చేసి చిత్రపటానికి పూల మాల వేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కటోర శ్రమతో దేన్నైనా సాధించవచ్చని భగీరథ మహర్షి నిరూపించారని పేర్కొన్నారు. సగర కులస్తుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి లక్ష్యసాధనకు కృషి చేయాలని తద్వారా అనుకున్న పనిని సాధించి నిరూపించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట రాజు సగర, జిల్లా మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్ సగర, మౌనిక సగర మాట్లాడుతూ సగర భగీరథ మహర్షి చరిత్రను వివరించారు. మహనీయుని స్మరణలో అందరూ ఉండాలని, ఆయన అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరూ నడవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వమే నిధులు విడుదల చేయడంపై ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్‌కిరణ్, అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ అధికారి సంపూర్ణ, అడ్మినిస్ట్రేషన్ అధికారి శ్యాంసుందర్, సగర సంఘం రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కానిగంటి శ్రీనివాస్ సగర, నాయకులు కొల్లూరి బుచ్చయ్య, కుర్మిండ్ల మనుసుకేష్, మహిళా నాయకులు కట్ట విజయ, గుంటి భాగ్య, కట్ట రాజమ్మ, కట్ట వసంత, కట్ట సరమ్మ, కట్ట లత, కట్ట ఈశ్వరతో పాటు మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన దంపతులను ఆశీర్వదించిన ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు

**శంషాబాద్. మే 4 తెలంగాణ వీణ .**

కోత్వాల్ గూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మధు యాదవ్ సోదరుడు శ్రీకాంత్ యాదవ్ వివాహము ప్రవళిక తో ఆదివారం జరిగింది. గోకుల్ గార్డెన్ లో వైభవంగా జరిగిన వివాహ వేడుకలకు కొత్వాల్ గూడ మాజీ సర్పంచ్ గుర్రంపల్లి ప్రసన్న లింగం యాదవ్ ఆహ్వానం మేరకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్. రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కస్తూరి నరేందర్ ముదిరాజ్. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు గణేష్ గుప్తా. మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్. మండల నాయకుడు కోడిగంటి చంద్రారెడ్డి. దూడల వెంకటేష్ గౌడ్. స్థానిక మాజీ కౌన్సిలర్ పగడాల లక్ష్మి శ్రీనివాస్ గౌడ్. కొడిచెర్ల శ్రీనివాస్ యాదవ్. నీరటి నరసింహ. మధు యాదవ్. గుంటి ప్రవీణ్ కుమార్. గంధం రవీందర్. శేఖర్ గుప్తా. అల్వాల అంజయ్య. రాకేష్ . మహేష్. మన్నే మధు. అంజి. సురేష్. బాలు. శివ .తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# నల్లగొండ కలెక్టరేట్ లో ఘనంగా భగీరథ జయంతి వేడుకలు

**నల్గొండ/చండూరు మే 4తెలంగాణ వీణ**

తన కఠోర తపస్సు తో గంగా జలాన్ని దివి నుండి భువికి తీసుకొచ్చి సమస్త జీవకోటికి ప్రాణాదారాన్ని అందించిన మహనీయులు శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా నల్లగొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రభుత్వం మరియు నల్లగొండ జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం అధికారికంగా ఇట్టి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, జిల్లా డి పి ఆర్ ఓ సగర జాతి ఆణిముత్యం వెంకటేశ్వర్లు సగర, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రామయ్య, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఇస్తాయిర్ నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లేట్ల మారయ్య సగర, మాజీ జిల్లా అధ్యక్షుడు గంట కృష్ణ సగర, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు నేర్లకంటి వసంత సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి బలుగూరి కర్ణాకర్ సగర, నేర్లకంటి పెద్ద జంగయ్య సగర, జోగిగూడెం గ్రామశాఖ అధ్యక్షులు ఉంగరాల వేమయ్య సగర, జిల్లా కోశాధికారి కొలుగూరి ప్రవీణ్ సగర, నేర్లకంటి సుధాకర్ సగర, పెండెం వెంకటేష్ సగర, గొల్లూరి యాదయ్య సగర, కొట్టాల గ్రామ సగర సంఘం అధ్యక్షుడు గంట యాదయ్య సగర, మర్రి శశిధర్ సగర, మర్రి శ్రవణ్ సగర, గొల్లూరి సురేందర్ సగర, గొల్లూరి యాదయ్య సగర, ధనలక్ష్మి సగర, దుంపల బిక్షమయ్య సగర తదితరులు పాల్గొని భగీరథ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.



# ఐలాపూర్ మల్లన్న జాతరలో పాల్గొన్న - ఎమ్మెల్యే జిఎంఆర్

**అమీన్పూర్ / తెలంగాణ వీణ**

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు మల్లేష్, కృష్ణ, రాజు, ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఈ బ్రిడ్జిని పట్టించుకునే నాధుడు లేడా ఇంకెంత మంది ప్రాణాలు తీస్తారు భూక్య సంతోష్ నాయక్

**తెలంగాణ వీణ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 04**

యాదాద్రి భువనగిరి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ, భువనగిరి నుండి జైదాపూర్ కి వెళ్లే మార్గంలో భువనగిరి వద్ద ప్లైఓవర్ నిర్మించారు, అట్టి బ్రిడ్జి పూర్తిగా గుంతల మయంగా, సీకులు పైకి తేలడం జరిగింది, నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం అది నిత్యం కూలీలు, రైతులు, పేద ప్రజలు ద్విచక్ర వాహనాల మీద, సైకిల మీద రోజు బోనగిరి కి దినసరి కూలికి వస్తూ ఉంటారు, కనుక రాత్రి సమయంలో ఆ గుంతలు కనిపియ్యక అనేకమంది అందులో పడి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది గాయాల పాలవడం జరుగుతుంది హాస్పిటల్లో లక్షల డబ్బులు విచ్చేస్తున్నారు, పేద ప్రాణాలు అంటే వీళ్ళకి లెక్క లేదా ఇంకా ఎన్ని ప్రాణాలు తీస్తారు ఇప్పటికైనా ప్రయాణికుల సౌలభ్యం కొరకు అట్టి బ్రిడ్జిని మరమ్మతు చేసి మరో ప్రాణం పోకముందే చర్యలు చేపట్టాలని ఆర్ %డ% బీ వ్యవస్థని కోరారు, ఈ కార్యక్రమంలో మహిళలు, రైతులు, ప్రయాణికులు పాల్గొన్నారు.



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్దాం..
సినిమా
05 సోమవారం,మే 2025


# నిశ్చితార్థం తర్వాత ఆగిపోయిన త్రిష పెళ్లి.. కారణాలు ఏంటో తెలుసా ?

చెన్నై చంద్రం త్రిష గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ వయస్సులోను త్రిష కుర్రహీరోలకి పోటీ ఇస్తుంది. ఇటు తెలుగు, అటు తమిళ భాషలలో వరుస అవకాశాలు దక్కించుకుంటుంది. నాలుగు పదుల వయస్సులోను త్రిష ఈ జోరు చూపిస్తుందంటే మాములు విషయం కాదు. చాలా మంది స్టార్ హీరోలతో కలిసి పని చేసింది త్రిష. ఇప్పుడు తెలుగులో చిరంజీవి సరసన నటిస్తుంది. విశ్వంభర చిత్రంతో త్రిష టాలీవుడ్‌కి కమ్ బ్యాక్ ఇస్తుంది. ఈ మూవీ హిట్ అయితే త్రిషకి తెలుగులో మళ్లీ అవకాశాలు వచ్చే ఛాన్స్ ఉంది. అయితే త్రిష సినిమాలు పక్కన పెడితే ప్రేమాయణాలు లెక్కలేనేంత మందితో నడిపిందని కోలీవుడ్ వర్గాలు కోడై కూసాయి.చి ధనుష్ వరకు అమ్మడు నడిపిన ప్రేమాయణాలు గురించి కథలు కథలుగా చెప్పుకొస్తారు . ఈ రోజు (మే 4న) త్రిష పుట్టినరోజు కాగా, ఆమెకి సెలబ్రిటీలు బర్త్ డే విషెస్ తెలియజేస్తున్నారు. ప్రస్తుతం త్రిష వయసు 42 సంవత్సరాలు. బర్త్ డే సందర్భంగా ఆమె పెళ్లి ఎందుకు క్యాన్సిల్ అయిందనే వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. త్రిష వరుణ్ అనే వ్యాపారవేత్తతో త్రిష నిశ్చితార్థం జరుపుకుంది. 2015 జనవరి 23న ఇరు కుటుంబాల సమక్షంలో వీరిద్దర ఎంగేజ్మెంట్ జరిగింది. ఇక పెళ్లి తరువాయి అనుకుంటున్న సమయంలో వీరిద్దరి బంధం మేలో ముగిసింది. ఇప్పటి వరకు వారి రిలేషన్ పెళ్లి వరకు ఎందుకు వెళ్లలేదు అనే దానిపై క్లారిటీ లేదు.కాకపోతే వీరిద్దరు విడిపోవడానికి గల కారణాలు పలు తెరపైకి వచ్చాయి. వరుణ్ కుటుంబానికి వ్యాపార నేపథ్యం ఉంది కాబట్టి వారు బిజినెస్ నేపథ్యం ఉన్న ఫ్యామిలీ అమ్మాయిని వారు కొరుకున్నారట. త్రిష సినిమా ఇండస్ట్రీకి సంబంధించిన అమ్మాయి, అందులో సినిమాలతో బిజీగా ఉండడం వలన వారికి నచ్చక పెళ్లికి నో చెప్పినట్టు టాక్ నడిచింది. ఇంక పెళ్లి ఎందుకు చేసుకోలేదు అని త్రిషని అడిగితే నిజం చెప్పాలంటే నాకు వివాహంపై నమ్మకం లేదు. పెళ్లి జరిగినా ఓకే.. జరక్కపోయినా నాకు బాధేమీ ఉండదు. కానీ ఒక విషయం మాత్రం గట్టిగా చెప్పగలను. నా మనసుకు నచ్చిన వ్యక్తి దొరికితే కచ్చితంగా చేసుకుంటా. ఇది మాత్రం పక్కా అని త్రిష పేర్కొంది.





# బాక్సాఫీస్ దగ్గర హిట్ 3 ఊచకోత.. వంద కోట్లకి చేరువలో అర్జున్ సర్కార్ మూవీ


ఈ మధ్య కాలంలో బాక్సాఫీస్‌ని షేక్ చేసిన చిత్రాలలో నాని హిట్ 3 చిత్రం ఒకటి. ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో మనం చూస్తూనే ఉన్నాం. మొదటి రోజు ఈ మూవీకి 43 కోట్ల రేంజ్‌లో గ్రాస్ కలెక్షన్స్ వచ్చాయి . ఇక రెండు రోజుల్లోనే నాని సినిమాకు 62 కోట్లు దాటాయి. ఇక మూడో రోజు కూడా మంచి నంబర్ వస్తుందని అంతా అనుకున్నారు. ట్రేడ్ వర్గాల అంచనాలకు తగ్గట్టుగా ఈ మూవీకి మూడు రోజుల్లో అదిరిపోయే వసూళ్లు వచ్చాయి. శనివారం ఒక్క రోజే రూ.20 కోట్లు వసూలు చేసిన ఈ సినిమా, థియేటర్లలో హౌస్‌ఫుల్ బోర్డులతో దూసుకెళ్తోంది.%హిట్ 3 చిత్రానికి మూడు రోజుల్లో 82 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు రాగా, ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. వాల్ పోస్టర్ టీం వదిలిన ఈ కలెక్షన్ పోస్టర్ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఈ లెక్కన ఆదివారం నాడు మరింతగా కలెక్షన్స్ పెరిగే అవకాశం లేదు. వీకెండ్‌లోనే ఈ చిత్రం వంద కోట్ల మార్క్ చేరుకుంటుందని ట్రేడ్ పండితులు భావిస్తున్నారు. వర్డ్ ఆఫ్ మౌత్, అద్భుతమైన ఆక్యుపెన్సీతో ఈ సినిమా అంతటా మంచి రెస్పాన్స్ దక్కించుకుంటుంది. . నార్త్ అమెరికాలో కూడా 'హిట్ 3' జోరు చూపిస్తోంది. ఇప్పటికే %వి%1.8 మిలియన్లు వసూలు చేసిన ఈ చిత్రం, %వి%2 మిలియన్ల క్లబ్‌లోకి అడుగుపెట్టే దిశగా దూసుకెళ్తోంది.ఈ సినిమా కోసం నానా ఎంతలా కష్టపడ్డాడో అందరికీ తెలిసిందే. షూటింగ్ చేస్తుండగా నానికి గాయాలు అయ్యాయి. తలకి గాయం, మొహానికి ఫైర్ అంటుకోవడం , రక్తం కారిన, కుట్లు వేసినా, ఫైర్ అంటుకున్నా కూడా అవేమి లెక్క చేయకుండా షూటింగ్ చేశాడు. తాను పడిన కష్టానికి మంచి ప్రతిఫలం వస్తుండడంతో నాని కూడా ఫుల్ హ్యాపీగా ఉన్నారు. చిత్రానికి మిక్కీ అద్భుతంగా బీజీఎం ఇచ్చాడని, ఏ సీన్‌కు ఎంత ఇవ్వాలి.. ఎక్కడ ఎంత కొట్టాలో అక్కడ అంతే కొట్టాడని, తనకు ఎలాంటి అవుట్ పుట్ అడిగానో అలాంటి అవుట్ పుట్ ఇచ్చాడని దర్శకుడు శైలేష్ రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. మొత్తానికి ఈ చిత్రం నాని కెరియర్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్ మూవీగా నిలిచింది.






# 'హరి హర వీరమల్లు' ఫైనల్ షెడ్యూల్ కోసం పవన్ రెడీ

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న 'హరి హర వీరమల్లు' చిత్రం చారిత్రక నేపథ్యంలో రూపొందుతోంది. 'రూల్స్ రంజన్' ఫేమ్ జ్యోతి కృష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రెండు భాగాలుగా రానున్న ఈ సినిమా మొదటి భాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, వీడియో గ్లింప్స్, పాటలతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మొదటి భాగం చిత్రీకరణ దాదాపు ముగింపు దశకు చేరుకుంది. అయితే, పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల మిగిలిన చిత్రీకరణ వాయిదా పడుతూ వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్ళీ ఈ చిత్ర షూటింగ్ ప్రారంభం కానుంది.



# బాలీవుడ్ ఒక 'ఫేక్' ఇండస్ట్రీ..


## బాబిల్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు

దివంగత బాలీవుడ్ నటుడు ఇర్ఫాన్ ఖాన్ తనయుడు బాబిల్ ఖాన్ తాజాగా బాలీవుడ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒక వీడియోలో ఆయన బాలీవుడ్‌ను "అసభ్యకరమైన, "నకిలీ" పరిశ్రమగా అభివర్ణించారు. అంతేకాకుండా, అనన్యా పాండే, అర్జున్ కపూర్ వంటి పలువురు ప్రముఖ నటీనటులను "మర్యాదలేని" వారిగా పేర్కొన్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో బాబిల్ ఖాన్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను తొలగించారు. వీడియోలో బాబిల్ ఖాన్ బాలీవుడ్‌లో తనకు ఎదురైన కొన్ని అనుభవాలను పంచుకుంటూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. అనన్యా పాండే, శనాయా కపూర్, అరిజిత్ సింగ్ వంటి వారి పేర్లను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ పరిశ్రమలోని కొన్ని వాస్తవాలను బయటపెట్టారు. అయితే, ఆ వాస్తవాలు ఏమిటనే దానిపై స్పష్టత లేదు. బాబిల్ ఖాన్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. బాలీవుడ్‌లో నెలకొన్న పరిస్థితులు, నటీనటుల మధ్య సంబంధాలు, పరిశ్రమలోని ఒత్తిడి వంటి అంశాలపై నెటిజన్లు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ విషయంపై బాలీవుడ్ నుండి ఇంకా ఎటువంటి అధికారిక స్పందన రాలేదు.మరోవైపు బాబిల్ ఖాన్ చేసిన వ్యాఖ్యలు ఒక సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా చేసినట్లు తెలుస్తుంది. ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసి ఆ తర్వాత ప్రమోషన్ అనడం ఫిల్మ్ ఇండస్ట్రీలో కామన్‌గా మారింది.



# 'పార్కింగ్' దర్శకుడితో కొత్త సినిమా

తమిళ స్టార్ హీరో సిలంబరసన్ టీఆర్(శింబు) మళ్లీ వరుస ప్రాజెక్ట్‌లను ఒకే చేస్తున్నాడు. ఇప్పటికే మణిరత్నం దర్శకత్వంలో రాబోతున్న థగ్ లైఫ్ సినిమాలో కీలక పాత్రలో నటించబోతున్న శింబు మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను ఒకే చేశాడు. శింబు తన తదుపరి చిత్రం '%బు=% 49'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ సినిమా శనివారం చెన్నైలో గ్రాండ్ లాంచింగ్‌తో ప్రారంభమైంది. ఈ చిత్రంలో ప్రముఖ నటుడు సంతానం కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరిద్దరూ 2015లో వచ్చిన 'వాలు' చిత్రం తర్వాత మళ్లీ కలిసి నటిస్తుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.%'పార్కింగ్' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న రామ్‌కుమార్ బాలకృష్ణన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. డాన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ చిత్రం నిర్మితమవుతోంది. సిలంబరసన్‌కు జోడీగా 'డ్రాగన్' ఫేమ్ కాయడు లోహర్ నటిస్తుండగా, సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు.ఈ చిత్రం కళాశాల నేపథ్యంలో సాగనుందని సమాచారం. తమిళ చిత్రాల్లో కనిపించే చెన్నై కాకుండా, హైదరాబాద్, కేరళలోని అందమైన క్యాంపస్‌లలో ఈ సినిమా షూటింగ్ జరగనుంది. కథలో సంతానం పాత్రకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని, సిలంబరసన్ స్వయంగా ఆయన పాత్ర ప్రాధాన్యతను పెంచేలా చూసుకున్నారని తెలుస్తోంది. ఈ సినిమా షూటింగ్ ఏప్రిల్ 2025 రెండవ వారంలో ప్రారంభం కావాల్సి ఉండగా, తాజాగా లాంచింగ్ కార్యక్రమం జరిగింది. సిలంబరసన్ నటిస్తున్న ఈ 49వ చిత్రంపై ఆయన అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు.



# కన్నడ భాష వివాదంపై వివరణ ఇచ్చిన సోనూ నిగమ్

కన్నడిగుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై ప్రముఖ నేపథ్య గాయకుడు సోనూ నిగమ్ తాజాగా స్పందించారు. ఈ మేరకు ఆయన ఒక వీడియోను విడుదల చేశారు.%బెంగళూరులో జరిగిన ఒక సంగీత కార్యక్రమంలో ఒక విద్యార్థి కన్నడ పాట పాడమని కోరగా, సోనూ నిగమ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "కన్నడ, కన్నడ, కన్నడ అంటూ ఇలాంటి భావజాలంతోనే కదా పహల్గామ్‌లో ఉగ్రదాడి జరిగింది" అని వ్యాఖ్యానించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ సంగీత కార్యక్రమంలో ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని ఆయన పరోక్షంగా ప్రస్తావించారు.ఈ వ్యాఖ్యలు కన్నడ ప్రజల మనోభావాలను దెబ్బతీశాయని కర్ణాటక రక్షణ వేదిక (కేఆర్‌వీ) పేర్కొంది. ఈ నేపథ్యంలో సోనూ నిగమ్‌పై భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్)లోని సెక్షన్లు 352(1), 351(2), మరియు 353 కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసింది. ఈ వివాదం ముదురుతుండటంతో సోనూ నిగమ్ తాజాగా ఒక వీడియో ద్వారా తన వివరణ ఇచ్చారు.సోనూ నిగమ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో విడుదల చేసిన వీడియోలో మాట్లాడుతూ, కచేరీ జరుగుతున్నప్పుడు కొందరు గూండాల్లా ప్రవర్తించి కన్నడ పాటలు పాడాలని డిమాండ్ చేశారని తెలిపారు. "కేవలం 4-5 మంది గూండాలు మాత్రమే కేకలు వేస్తున్నారు. నిజానికి, వేలాది మంది వారిని ఆపడానికి ప్రయత్నించారు. అమ్మాయిలు వారిపై అరుస్తూ, 'డిస్టర్బ్ చేయకండి' అని చెబుతున్నట్లు నాకు గుర్తుంది. పహల్గామ్‌లో దుస్తులు విప్పినప్పుడు భాష అడగలేదని వారికి గుర్తు చేయడం చాలా ముఖ్యం. కన్నడిగులు చాలా మంచివారు. భాషా తీవ్రవాదం గురించి ఒక అల ఉందనే భావన ఉండకూడదు. అలాంటిదేమీ లేదు. ప్రతిచోటా 4-5 మంది చెడ్డవారు ఉంటారు" అని ఆయన అన్నారు.అంతేకాకుండా, "మిమ్మల్ని పాడమని బెదిరించడానికి వారిని అనుమతించకూడదని వారికి గుర్తు చేయడం చాలా ముఖ్యం. నేను గంటసేపు కన్నడ పాటలు పాడాలని అనుకున్నాను. ప్రజలను రెచ్చగొట్టే వారిని ఆపడం చాలా ముఖ్యం.

# త్రిష బర్త్‌డే.. 'విశ్వంభర' నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్

టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీల్లో ఒకటైన విశ్వంభర సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న ఈ సోషియో ఫాంటసీ చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే మువీ నుంచి విడుదలైన టీజర్‌కు మంచి స్పందన లభించింది. అయితే ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. నేడు త్రిష పుట్టినరోజు కావడంతో మూవీ నుంచి స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. త్రిష ఇందులో అవని అనే పాత్రలో కనిపించబోతుంది. చీరకట్టులో ఆమె మెరిసిపోతూ కనిపించారు.%'బింబిసార' ఫేమ్ వశిష్ట ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్, విక్రమ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. మరోవైపు, ఈ సినిమా విడుదల తేదీని కూడా త్వరలోనే ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part  Without Written